
ఈనాడు ప్రకాశం

ఆదివారం 20 ఆగస్టు 2017 | 16 పేజీలు




చీరాల: అంధకారంలో రామకృష్ణాపురం గ్రామం

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి'... అనే సామెతను పంచాయతీల్లో పాలకులు పక్కాగా అమలు చేస్తున్నారు. కొద్దిగా మార్పులు చేసి దీపం పేరిట తాము చక్కబడుతున్నారు. పల్లెల్లో స్థాయికి మించి, ఆదాయానికి మించి వీధి దీపాల కోసం ఖర్చు చేస్తున్నారు. పంచాయతీల వ్యవస్థలో ఈ వీధి దీపాల వ్యయాన్ని అదుపు చేయడమే పెద్ద లోపమై తిష్ట వేసింది. జిల్లాలో నకిలీ బిల్లులు, అధిక ధరలకు కొనుగోళ్లతో ఈ లోపం అవినీతిమయంగా మారింది...! ఖర్చులు చూస్తే రూ. లక్షల్లో ఉంటున్నాయి. వెలుగులు చూస్తే చీకట్ల మాటున కొట్టుకుపోతున్నాయి. ఇదీ పల్లెల్లో పరిస్థితి.

- దర్శి మండలం పోతవరం గ్రామాన్నే తీసుకుంటే ఈగ్రామంలో 450 కుటుంబాలు ఉంటున్నాయి. మొత్తం జనాభా రెండు వేల లోపే ఉంటారు. వార్షికాదాయం రూ. 5 లక్షలకు మించి లేదు. ఇక్కడ గడచిన మూడేళ్లలో వీధి దీపాల కొనుగోళ్లు, నిర్వహణ కోసం రూ. 10,02,640 వ్యయం చేశారు. ఈ పంచాయతీ ఆదాయం, నిధుల్లో ఇది మూడో వంతు. ఈ గ్రామంలో ఏడాదిన్నర కాలంగా 22 స్తంభాలకున్న వీధి వీపాలు వెలగడం లేదు. తరచూ మరమ్మతులు, నిర్వహణ అంటూ నిధులు వ్యయం చేస్తూనే ఉన్నారు.
- కురిచేడు మండలం పడమర వీరాయపాలెంలో 1100 కుటుంబాలు నివసిస్తున్నాయి. మొత్తం జనాభా 4800 ఉంటారు. వార్షికాదాయం రూ. 7 లక్షల లోపు ఉంటుంది. ఇక్కడ ఈ మూడేళ్లలో రూ. 8.35 లక్షల వీధి దీపాల పేరిట ఖర్చు చేశారు. కానీ ఈ గ్రామంలో 46 స్తంభాల వీధి దీపాలు వెలగడం లేదు.
- చీరాల సమీపంలోని పందిళ్లపల్లి గ్రామంలో ఏడాదిలో రూ. 1.30 లక్షలు వ్యయం చేశారు. కానీ గ్రామంలో నిత్యం అంధకారమే. ఇదే తరహాలో రామకృష్ణాపురం లోనూ వెలుగులు లేకున్నా, నిధుల వ్యయం మాత్రం యథావిధిగానే ఉంటోంది.

- జనానికి చీకటి... పాలకులకు 'ఆకలి'
- పల్లెల్లో డబ్బును మింగేస్తున్న వీధిలైట్లు
- పద్దుల్లో 40 శాతం వాటి కోసమే
- విపణిలో కంటే అధిక ధరకు కొనుగోళ్లు
- ప్రతి పంచాయతీల్లో రూ. లక్షల్లో వ్యయం

దీపం ఆర్పేస్తోంది...!



ఒంగోలు

జిల్లావ్యాప్తంగా 1036 పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో వీధిదీపాల వ్యయం భారీగానే ఉంటోంది. రూ. 2 లక్షల వార్షికాదాయం లేని పంచాయతీల్లో కూడా ఏటా రూ. లక్ష వరకు వ్యయం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి పంచాయతీలోనూ సగటున ఏటా రూ. 2.70 లక్షలు వీధి దీపాల వ్యయం ఉంటుందని అంచనా. దీని ప్రకారం ఏటా జిల్లాలో దాదాపు రూ. 30 కోట్లు వ్యయం చేస్తున్నారు. ఆదాయం లేని, నిధులు తక్కువగా వస్తున్న ఊర వపాలెం, చాగిరాల వంటి పల్లెల్లో కూడా ఏటా రూ. 1.20 లక్షల వ్యయం చూపుతున్నారు. పల్లెలకు అందుతున్న నిధుల్లో 30 నుంచి 40 శాతం వీధి దీపాల మిగతా 11లో »



ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఒంగోలు, అద్దంకి, పంగులూరు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్క నాటి నప్పటి దృశ్యమిది. - 16లో

చిన్న కోడిగుడ్లు వస్తే
తిప్పి పంపండి



మాట్లాడుతున్న స్త్రీ, శిశు అభివృద్ధి సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి పీడీ లక్ష్మీదుర్గ

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్న కోడిగుడ్లు వస్తే వెంటనే తిప్పి పంపాలని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంక్షేమశాఖ పీడీ సీహెచ్ లక్ష్మీదుర్గ ఐసీడీఎస్ పర్యవేక్షకులను, అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. శనివారం స్థానిక స్త్రీ శిశు అభివృద్ధి సంక్షేమశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ పర్యవేక్షకులతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మీదుర్గ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సామాజిక బాధ్యతతో పని చేయాలన్నారు. మీ సొంత పిల్లలకు ఆహారం ఇస్తున్నట్లుగానే భావించి చిన్నారులకు మంచి పోషణ అందించాలని ఉద్బోధించారు. కనీసం 50 గ్రాముల బరువు ఉన్న కోడిగుడ్లనే కేంద్రాలకు మిగతా 11లో »

శివమెత్తిన సాయి అఖిల్ 2లో

ఇంట పండిస్తే.. ఆ తృప్తే వేరప్పా...! 8,9లో

'నీరు-చెట్టు' అసలుకే ఎసరెట్టు 15లో

శివమెత్తిన సాయి అఖిల్

50 పరుగులకే కుప్పకూలిన విజయనగరం



గుంటూరు, విజయనగరం జిల్లా జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం



అయిదు వికెట్లతో సత్తా చాటిన సాయి అఖిల్

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: గుంటూరు జట్టు ఆఫ్ స్పిన్నర్ సాయి అఖిల్ సంచలన బౌలింగ్‌తో విజయనగరం జిల్లా జట్టు విలవిల్లాడింది. 25.2 ఓవర్లలో కేవలం 50 పరుగులకే మొత్తం జట్టంతా చాపచుట్టేసింది. ఏసీఏ అండర్-16 గ్రూప్-బి క్రికెట్ టోర్నీలో భాగంగా విజయనగరం-గుంటూరు జిల్లా జట్ల మధ్య మూడు రోజుల మ్యాచ్ ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో శనివారం ప్రారంభమైంది. శనివారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షంతో మైదానం చిత్తడిగా మారడంతో ఆట ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుంటూరు జట్టు విజయనగరం జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బ్యాటింగ్ చేపట్టిన విజయనగరం జట్టును గుంటూరు బౌలరు సాయి అఖిల్ బెంబేలెత్తించాడు. ఎనిమిది ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం పది పరుగులు మాత్రమే ఇచ్చి అయిదు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇతడి బౌలింగ్‌లో నాలుగు మెయిడెన్ ఓవర్లు ఉన్నాయి. అఖిల్ విజృంభణతో విజయనగరం బ్యాట్స్‌మెన్ పట్టుమని పదినిమిషాలు క్రీజ్‌లో నిలవలేకపోయారు. ఈ జట్టులో ఎం.రవికిరణ్ 56 బంతుల్లో రెండు బౌండరీలతో 21 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ పెద్దగా పరుగులు సాధించలేకపోయారు. దీంతో విజయనగరం జట్టు 25.2 ఓవర్లలో 50 పరుగులకే ఆలౌటైంది. గుంటూరు బౌలర్లలో పి.వెంకటేష్ పది పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, వి.రామిరెడ్డి, షాన్ రోనాల్డ్ చెరొక వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ చేపట్టిన గుంటూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి రెండు ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా రెండు పరుగులు చేసింది.

నవోదయ రెండో విడత ఫలితాల విడుదల

తర్లుపాడు, న్యూస్‌టుడే: కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ విద్యాలయం-2లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి రెండో విడత జాబితాను శనివారం విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఆరో తరగతిలో మొత్తం 80 సీట్లు ఉండగా... ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మొదటి విడతలో 69 మంది విద్యార్థులు చేరినట్లు చెప్పారు. మిగిలిన 11 సీట్లకు... హాల్ టికెట్ నెంబర్లు ఎఫ్01955, జీ00074, ఐ00579, ఐ03326, ఐ03963, ఐ04749, ఎం00295, ఎం03771, ఎన్00300, కె02788, కె04182 గల అభ్యర్థులు అర్హత సాధించినట్లు వెల్లడించారు. వీరికి పోస్టు ద్వారా వివరాలు పంపినట్లు వివరించారు.

గ్రహణంమొర్రి పిల్లలకు శస్త్రచికిత్సల కోసం వైద్య పరీక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గ్రహణంమొర్రి, గ్రహణశూల పిల్లలకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేసేందుకు చెన్నైకి చెందిన మీనాక్షి అమ్మాళ్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో ఎం.వి.సుధాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 24 మంది పిల్లలను పరీక్షల కోసం తల్లిదండ్రులు తీసుకురాగా-వారిలో 19 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధరించారన్నారు. ఈ చిన్నారులను ప్రత్యేక వాహనంలో చెన్నైకి పంపుతామని అన్నారు. కార్యక్రమంలో సహితవిద్య సమన్వయకర్త ఎం.శామ్యూల్, జగన్నాథరావు, సీఎంఓ కొండారెడ్డి, మాలిక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు పేర్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గురుపూజోత్సవం సందర్భంగా ప్రతి మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఈనెల 24వతేదీలోగా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని డీఈవో విజయభాస్కర్ ఎంఈవోలు, ఉప విద్యాశాఖ అధికారులను కోరారు. సెప్టెంబరు అయిదో తేదీ గురుపూజోత్సవం సందర్భంగా ఈ అవార్డులు అందజేస్తామన్నారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన నలుగురు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కమిటీని నియమించామన్నారు. మండలంలో అన్ని కేటగిరీలు కలిపి ప్రతిభావంతులైన ముగ్గురు టీచర్లను ఎంపిక చేయాలన్నారు. డైరెక్టర్ కార్యాలయం నుంచి ఇచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగా తుది ఎంపిక జరుగుతుందన్నారు.

బ్యాంకుల వద్ద మాటేసి... జనం సొమ్ము కాజేసి...

పోలీసుల అదుపులో ఒడిశా దొంగలు తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల చోరీలు

పర్చూరు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలు ప్రకాశం జిల్లా పర్చూరు పోలీసులకు చిక్కారు. ఒడిశాకు చెందిన వీరిలో ఇద్దరు దగ్గరి బంధువులు కాగా మరొకరు వారికి తెలిసిన వ్యక్తని సమాచారం. పర్చూరు యూనియన్ బ్యాంకులో నగదు డ్రా చేసుకొని తీసుకెళుతున్న వ్యక్తి ద్విచక్ర వాహనం నుంచి రూ.3 లక్షల నగదు అపహరించిన కేసుపై పోలీసుల దర్యాప్తులో నిందితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జులై 10వ తేదీన పర్చూరు మండలం దేవరపల్లికి చెందిన ముప్పాళ్ల రత్తయ్య స్థానిక యూనియన్ బ్యాంకులో రూ.3 లక్షలు నగదు డ్రా చేశారు. ఆ సొమ్మును తన ద్విచక్ర వాహనం ట్యాంకుపై ఉండే కవరులో పెట్టుకొని ఇంకొల్లు రోడ్డులోని పాఠశాల వద్దకు వెళ్లాడు. వాహనం ఆపి కొద్దిదూరంలో పాఠశాలలో ఉన్న తన కుమార్తె, ఉపాధ్యాయురాలితో మాట్లాడుతున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి ద్విచక్ర వాహనంలోని నగదు అపహరించుకొని వెళ్లారు. వాహనం వద్ద ఇద్దరు వ్యక్తులు తచ్చాడుతున్న రత్తయ్య గమనించి అక్కడకు వెళ్లేసరికి వారిద్దరూ మరో ద్విచక్ర వాహనంపై ఎక్కి పరారయ్యారు. అనుమానంతో రత్తయ్య తన వాహనం కవరును పరిశీలించగా సొమ్ము కనిపించలేదు. తనకు కనిపించిన అగంతుకులే సొమ్ము అపహరించారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో లభించిన దృశ్యాలు, చరవాణి సంభాషణల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఒడిశాకు చెందిన ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధరించుకున్నారు. లభించిన ఆధారాలతో నిందితులు భద్రాచలంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిందితులు భద్రాచలం, హనుమాన్ జంక్షన్, ఏలూరు, పర్చూరులలో రూ.18 లక్షల వరకు దొంగతనాలకు పాల్పడినట్లు సమాచారం. ఒడిశాలో వీరిపై పలు కేసులు నమోదు కావడంతో భద్రాచలానికి మకాం మార్చినట్లు తెలిసింది. గ్రామాల శివారు ప్రాంతాల్లో పేదలు నివసించే చోట అద్దెకు ఇల్లు తీసుకోవడం, పాత వస్తువులు అమ్మే పేరుతో పరిసరాలను గమనించడం వీరి నైజం. ముఖ్యంగా బ్యాంకుల పరిసరాలపై దృష్టి పెడతారు. రెక్కీ నిర్వహించుకొని బ్యాంకులో నగదు ఎక్కువ మొత్తంలో డ్రా చేసే వారిని వెంటాడి నగదు దోచుకుంటుంటారు. పోలీసులు వీరిని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు సమాచారం.

ఆటో బోల్తా - పది మందికి గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం

రావిపాడు(కంభం), న్యూస్‌టుడే: పెద్దఓబినేనిపల్లి నుంచి కంభంకు ప్రయాణికులతో వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన శనివారం విద్యుత్ ఉప కేంద్రం వద్ద శనివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పది మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో పెద్దఓబినేనిపల్లికి చెందిన నాగం మాలక్షమ్మ, కేతనబోయిన చిన్న తిరుపాలు, పల్లా మాధవరావు, బాలకోటమ్మ, తెల్లగొర్ల కాశయ్యలు, నాగులవరానికి చెందిన రాధ, ఆటో డ్రైవరు టి. చిన్నసుబ్బయ్య, రెట్లపల్లికి చెందిన నాలి పెద్దన్న, గుమ్మా ఆవులక్క, రోలుగుంపాడుకు చెందిన సూరెబోయిన రామయ్య, పసుపులేటి చలమయ్యలు గాయపడ్డారు. ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నపాపకు మాత్రం ఎటువంటి దెబ్బలు తగలలేదు. క్షతగాత్రులను కంభం వైద్యశాలకు తరలించారు. పెద్దన్న, మాలక్ష్మమ్మల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామా నాయక్ తెలిపారు.



క్షతగాత్రులు నాలి పెద్దన్న, నాగం మాలక్ష్మమ్మ

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

గుంటుపల్లి(పీసీపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని గుంటుపల్లి గ్రామం నుంచి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని దళారులు మధు, రామయ్య అనే వ్యక్తులు తరలిస్తున్నట్టు సమాచారం అందింది. స్పందించిన ఎస్ఐ సిబ్బందిని అక్కడికి పంపి బియ్యం ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు.



పట్టుకున్న రేషన్ బియ్యం, నిందితులను చూపిస్తున్న పోలీసులు

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో సంచలనం రేకెత్తించిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె.ప్రకాష్‌రావు, సీఐ కె.నరసింహారావులు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఇత్తడి మరియమ్మ(30)కు జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి చెందిన ఇత్తడి రవితో 11 సంవత్సరాల క్రితం వివాహమైంది. రవికి మరియమ్మ రెండో భార్య. వీరికి ఎనిమిదేళ్ల కుమారుడు ఉన్నాడు. వీరి మధ్య వివాదం తలెత్తడంతో కొంత కాలం నుంచి వేర్వేరుగా జీవిస్తున్నారు. మరియమ్మ కందుకూరు పట్టణంలోని కేశరగుంట కాలనీలో నివాసం ఉంటూ సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంకు చెందిన కోటేశ్వరరావుతో సహ జీవనం చేస్తోంది. నెల రోజుల క్రితం ఉప్పుచెరువులోని ఏకలవ్యనగర్‌లోకి వీరు మకాం మార్చారు. ఉప్పుచెరువు ప్రాంతానికి చెందిన కందుర్తి లక్ష్మణ్ ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. మరియమ్మకు, లక్ష్మణ్‌కు మధ్య పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలో ఈ నెల 11న వీరిద్దరు ఆ కాలనీ శివారు ప్రాంతానికి వెళ్లారు. కలిసి మద్యం తాగారు. ఈ సమయంలో ఇద్దరి మధ్య గొడవ తలెత్తింది. లక్ష్మణ్‌ను మరియమ్మ చెప్పుతో కొట్టడంతో అతను తీవ్ర ఆగ్రహావేశానికి గురయ్యాడు. మరియమ్మ తలను నేలకేసి పలుమార్లు కొట్టాడు. తీవ్ర గాయాలైన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. మృతురాలి సోదరి ఫిర్యాదు మేరకు ఈ నెల 12న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని శనివారం అరెస్టు చేశారు. న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రకాష్‌రావు, సీఐ నరసింహారావు

ఉలవపాడు రిజర్వ్ కాలనీలో చోరీ

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడులోని రిజర్వ్ కాలనీలో ఆసుపత్రి ఉద్యోగి దాసరి ప్రసాదరావు ఇంట్లో చోరీ చోటుచేసుకుంది. సుమారు రూ.3 లక్షలకు పైగా నగదు, పదకొండున్నర సవర్ల బంగారం చోరీకి గురైంది. బాధితుడు, పోలీసులు తెలిపిన మేరకు... దాసరి ప్రసాదరావు భార్య మృతిచెందారు. అయిదు నెలలుగా ఆయన ఒక్కరే అద్దె ఇంటిలో ఉంటున్నారు. ఎప్పటిలాగే ప్రహరీ గేటుకు తాళం వేసి టీవీ చూస్తూ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత నిద్రకు ఉపక్రమించారు. శనివారం ఉదయం నిద్ర లేచి చూసేసరికి బీరువా వద్ద పర్సు కింద పడి ఉండటాన్ని గమనించారు. బీరువా తెరిచి చూడగా అందులో భద్రపరిచిన నగదు, బంగారు ఆభరణాలున్న బ్యాగు కనిపించలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. కందుకూరు సీఐ నరసింహారావు, ఉలవపాడు ఎస్సై రమణయ్య ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇటీవల చీటీ పాట నుంచి వచ్చిన రూ.2 లక్షల నగదుతో పాటు, మరో వ్యక్తి ఇచ్చిన రూ.లక్షకు పైగా నగదు బీరువాలోనే దాచి ఉంచినట్టు పోలీసులకు తెలిపారు. అలాగే బ్రాస్‌లెట్, ఉంగరాలు, గొలుసు ఇతర వస్తువులకు సంబంధించి పదకొండున్నర సవర్ల బంగారం కూడా బీరువాలోని బ్యాగులో ఉంచినట్టు చెప్పారు. నిద్రిస్తున్న సమయంలో దొంగలు ఇంటిలోకి ప్రవేశించి చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఇంటి ఆరవణలోని చెట్టు కింద పడి ఉన్న ఖాళీ బ్యాగును గుర్తించారు. ఒంగోలు నుంచి క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. పోలీస్ జాగిలాన్ని రప్పించారు. జాగిలం ఇంటి పరిసరాలను పరిశీలించిన అనంతరం అలగాయపాలెం రోడ్డు వరకూ వెళ్లి తిరిగి ఇంటికి వచ్చింది. ఇంటికి కొద్ది దూరంలో ఉన్న రైల్వే ట్రాక్ దాటి తోటల్లోకి వెళ్లింది. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని సీఐ నరసింహారావు, ఎస్సై రమణయ్య తెలిపారు.



జాగిలాలతో పోలీసుల పరిశీలన



గృహ యజమాని నుంచి వివరాలు తెలుసుకుంటున్న కందుకూరు సీఐ

విద్యుదాఘాతంతో వ్యాపారి మృతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: కోళ్ల ఫారంలో విద్యుత్తు దీపం ఏర్పాటు చేసే సమయంలో విద్యుదాఘాతానికి గురై బెల్లం శ్రీనివాస్ (47) అనే చికెన్ దుకాణం వ్యాపారి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. .. పులికొండకు చెందిన బెల్లం శ్రీనివాస్ చీమకుర్తిలో నివాసముంటూ స్థానిక ఇసుకవాగు ప్రాంతంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఆయనకు పట్టణ శివారులో ఓ కోళ్ల ఫారం కూడా ఉంది. శుక్రవారం రాత్రి ఆ ఫారమ్‌లోని ఇనుప రాడ్డుకు ట్యూబ్‌లైటు ఏర్పాటు చేసేందుకు... ఇనుప నిచ్చెన వేసుకొని ప్రయత్నిస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.వి.చౌదరి తెలిపారు.



మృతి చెందిన శ్రీనివాస్

ద్విచక్ర వాహనాలు ఢీకొని...

కంభం, న్యూస్‌టుడే: రెండు ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన శనివారం స్థానిక రావిపాడు రోడ్డులో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రమాదంలో రావిపాడు గ్రామానికి చెందిన క్రిష్టంశెట్టి పెద్ద కోటేశ్వరరావు తీవ్రంగా గాయపడి ఒంగోలు వైద్యశాలలో మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం కంభం నుంచి రావిపాడుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పెద్ద కోటేశ్వరరావు వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. గాయపడ్డ కోటేశ్వరరావును చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య రాములు, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నాం అని ఎస్సై రామా నాయక్ చెప్పారు .



పెద్ద కోటేశ్వరరావు మృతదేహం

కంటెయినర్ ప్రమాదంలో డ్రైవర్...

అద్దంకి: అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై పట్టణంలోని భవానీ కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటెయినర్ లారీ ఢీకొని నర్రావారిపాలేనికి చెందిన మారాసు సుబ్బారావు(37) శనివారం దుర్మరణం పాలయ్యాడు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఈయనను వెనుకగా వస్తున్న కంటెయినర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమచారం మేరకు.. దక్షిణ అద్దంకిలోని నర్రావారిపాలేనికి చెందిన సుబ్బారావు భవానీ కూడలిలోని ఫౌండ్రీ నుంచి తేనీరు తాగేందుకు శనివారం సాయంత్రం బయటకు వచ్చారు. రోడ్డుపైకి చేరిన కొద్ది సేపటికే వెనుకగా వస్తున్న ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన కంటెయినర్ లారీ బలంగా ఢీకొంది. అనంతరం ఆపకుండా పరారయ్యారు. గమనించిన స్థానికులు వెంటాడి మధురానగర్ వద్ద లారీని నిలిపి పోలీసులకు సమాచారం అందించారు. తలపై లారీ వెళ్లడంతో ఆయన తల ఛిద్రమై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్సై సుబ్బరాజు, సీఐ ఎం.హైమారావు సందర్శించి వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బరాజు తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై తదితరులు

గిద్దలూరు

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

ఎల్లుపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం ఎల్లు పల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉదయం 5 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పేరం హరినాథరెడ్డి, జగన్నాథరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుడికి ఆర్థిక సాయం

అల్లినగరం(కొమరోలు గ్రామీణం): అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడికి మాజీ ఎమ్మెల్యే అన్నారాంబాబు శనివారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన మోటుపోతు చలపతి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన రూ.10 వేలను గ్రామ నాయకులు గోల్కొండ సుభాన్, విశ్వరూపం, చాంద్‌భాష చేతుల మీదుగా అందించారు.



అనుమతి పత్రాలు పంపిణీ చేస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు

అన్ని పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

రాచర్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు ఆదివారంలోగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్‌వో వై.వెంకటేశ్వర్లు అన్నారు. రాచర్ల స్వర్ణభారత్ గ్యాస్ ఏజెన్సీని శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని పలు పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3,315 పాఠశాలలకు 6,630 గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి ఎం.కాశీఈశ్వరరావు, ఏఎస్‌వో ఖాదర్‌మస్తాన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొమరోలులో...

కొమరోలు, న్యూస్‌టుడే: మండలంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన 64 వంట ఏజెన్సీలకు అవసరమైన గ్యాస్ సిలిండర్లను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు శనివారం ఎమ్మార్సీలో అందచేశారు. ప్రస్తుతం పాఠశాలల నిర్వహణ నిధుల నుంచి రూ.4,500లు గ్యాస్ కనెక్షన్ల కోసం ప్రధానోపాధ్యాయులు చెల్లించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నాసిరకంగా డివైడర్ ఆధునికీకరణ

గ్రానైట్ వ్యర్థాలతో పనులు లోపించిన అధికారుల పర్యవేక్షణ



గ్రానైట్ ఫ్యాక్టరీలోని వ్యర్థాలతో తయారు చేసిన కంకర

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే:

గిద్దలూరు నగర పంచాయతీలోని గిద్దలూరు - నంద్యాల రహదారిలో నగర పంచాయతీ అధికారులు డివైడర్ ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. గుత్తేదారుడు పనులు నాసిరకంగా చేపడుతున్నప్పటికీ ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. గుత్తేదారునికి అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి అండ ఉండటంతో ఇంజినీరింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రూ.2 లక్షలు వృథా...

గిద్దలూరు - నంద్యాల రహదారిలోని జయరాం లాడ్జి వద్ద సుమారు 40 మీటర్ల డివైడర్ ఆధునికీకరణ పనులను రూ.2 లక్షలతో చేపడుతున్నారు. ప్రస్తుతం గుత్తేదారుడు రెండున్నర అడుగులు ఎత్తుతో వాల్స్ నిర్మాణం చేపడుతున్నాడు. నిర్మాణంలో ఎం 30 రకంతో 20 ఎంఎం నాణ్యమైన కంకర చీమకుర్తి నుంచి తీసుకవచ్చి పనులకు వాడాల్సి ఉంది. అలా కాకుండా చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమల నుంచి తీసుకొచ్చిన వ్యర్థాలతో తయారు చేసిన కంకర వాడుతున్నారు. నాణ్యమైన కంకరతో పోలిస్తే గ్రానైట్ వ్యర్థాలతో తయారు చేసిన కంకర యూనిట్ ధర రూ.600 వరకు తక్కువగా వస్తుండటంతో గుత్తేదారులు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చొరవ తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నాసికరం కంకరతో చేపడుతున్న డివైడర్ ఆధునికీకరణ పనులు

నాణ్యమైన కంకర వేసేలా చర్యలు తీసుకుంటాం

గ్రానైట్ ఫ్యాక్టరీలోని వ్యర్థాలతో తయారు చేసిన కంకరను ఉపయోగిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. అలాంటి కంకర వినియోగిస్తుంటే వెంటనే తొలగించి నాణ్యమైన కంకరను వినియోగించేలా చర్యలు చేపడతాం.

– సాంబిరెడ్డి, ఏఈ, గిద్దలూరు నగరపంచాయతీ

మద్యం మత్తులో మహిళపై దాడి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: బడ్డీలో తీసుకున్న సిగరెట్‌కు డబ్బులు అడిగినందుకు మద్యం మత్తులో ఉన్న యువకులు గాలి రంగమ్మ అనే మహిళపై దాడిచేసిన సంఘటన శనివారం సాయంత్రం గిద్దలూరులోని నరవ రహదారిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గిద్దలూరు నరవ రహదారిలోని ఓ మద్యం దుకాణంలో బోయిళ్ల వెంకటరామిరెడ్డి, సూరా ప్రసాదరెడ్డి, యర్రం అంకిరెడ్డి అనే యువకులు మద్యం తాగి సమీపంలోని బడ్డీలో సిగరెట్ తీసుకున్నారు. తీసుకున్న సిగరెట్‌కు మహిళ డబ్బులు అడగటంతో దుర్భాషలాడి ఆమెపై దాడి చేశారు. వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఆమె కొడుకు, మరో వ్యక్తి గంటా తిరుమలరెడ్డిపై కూడా రాళ్లతో దాడి చేశారు. గమనించిన స్థానికులు వెంటనే యువకులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గాయపడినవారిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితురాలు గాలి రంగమ్మ ఫిర్యాదు మేరకు గిద్దలూరు ఎస్‌ఐ కె.మల్లికార్జున కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నిందితులతో ఎక్సైజ్‌శాఖ అధికారులు

మద్యం విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు ఎక్సైజ్ శాఖ అధికారులు శనివారం ఉదయం బేస్తవారిపేట మండలంలోని పలు గ్రామాల్లో దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న 39 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం బేస్తవారిపేటకు చెందిన ఎస్.ఖాదర్‌బాషా వద్ద 12 సీసాలు, చిన్న ఓబినేనిపల్లెకు చెందిన పి.పుల్లయ్య వద్ద 16, బేస్తవారిపేటకు చెందిన బి.నారాయణ వద్ద ఉన్న 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో గిద్దలూరు ఎక్సైజ్ ఎస్‌ఐ పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

క్లబ్ రహదారి (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల సంఘం నాయకుడు ఆర్.మల్లికార్జున రావు డిమాండ్ చేశారు. గిద్దలూరు ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరసన నాలుగో రోజుకు చేరింది. కార్మికులకు ఎనిమిది గంటలు మాత్రమే పని కల్పించాలని, పింఛన్ సౌకర్యం అములు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అబ్దుల్ అజాద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు పెంచుదాం

యాచవరం (అర్ధవీడు), న్యూస్‌టుడే: మొక్కల పెంపకాన్ని బాధ్యతగా చేపట్టాలని గ్రామ సర్పంచి కోటపాటి రంగమ్మ, డీఆర్వో వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అటవీ శాఖ ఆధ్వర్యంలో యాచవరం జడ్పీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం, వాటి పరిరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అటవీశాఖ బీట్ అధికారులు సైమన్‌పీటర్, జాన్‌సన్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట, న్యూస్‌టుడే: మొక్కల పెంపకం అందరి బాధ్యత అని జేపీ చెరువు అటవీ శాఖ సెక్షన్ అధికారి ఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వన సంరక్షణ మానవ మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో బీటు అధికారి జె.శ్రీనివాసులు, సిబ్బంది కె.సుభద్రాదేవి, కేశవరావు, పి.కళ్యాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకవీడు (రాచర్ల) న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అడవుల సంరక్షణకు తోడ్పడాలని అటవీ సెక్షన్ అధికారి ఎంవీ రమణయ్య అన్నారు. శనివారం మండలంలోని ఆకవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో 68వ వన మహోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి ముందు పచ్చదనం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీ బాస్కరరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రామాంజనేయరెడ్డి, రంగస్వామి, ధనలక్ష్మి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఆకవీడులో...

పూరిల్లు దగ్ధం

తాటిచెర్ల(కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: అకస్మాత్తుగా అర్ధరాత్రి మంటలు వ్యాపించడంతో పూరిల్లు దగ్ధమైన ఘటన తాటిచెర్ల ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న క్రిష్టఫర్‌కు చెందిన ఈ ఇంట్లో గత కొంత కాలంగా అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు నివాసం ఉంటుంది. శనివారం అర్ధరాత్రి ఒక్క సారిగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వృద్ధురాలు సురక్షితంగా బయట పడింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రంగనాయకస్వామికి ప్రత్యేక పూజలు

జెల్లివారిపుల్లలచెరువు (రాచర్ల), న్యూస్‌టుడే: మండలంలోని నల్లమల అడవులలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో శనివారం పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. నంద్యాలకు చెందిన శిరిగిరి రంగస్వామి, భానురేఖ అన్నసంతర్పణ చేయించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బి.గాలయ్య, సభ్యులు పత్తి మోహన్, వి.రాజయ్య, జి.పుల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సింగరిపల్లెకు బస్సు

కొమరోలు, న్యూస్‌టుడే: గిద్దలూరు నుంచి కొమరోలు మీదుగా సింగరిపల్లెకు ఈ నెల 20 నుంచి ఆర్టీసీ బస్సును పునరుద్ధరిస్తున్నట్లు గిద్దలూరు డిపో మేనేజరు విజయకుమార్ శనివారం తెలిపారు.

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర– లై, నటరాజ్– జయ జానకి నాయక, కృష్ణ– నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస– ఫిదా **బేస్తవారపేట** : కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి **కంభం**: వెంకటేశ్వర: నేనే రాజు నేనే మంత్రి, స్టార్: లై, విక్టరీ: జయ జానకి నాయక


పోలీసు స్టేషన్‌లో ఉంచిన ఆటోలు

ఆటోల పట్టివేత

కంభం, న్యూస్‌టుడే: స్థాయికి మించి ప్రయాణీకులతో వెళ్తున్న ఎనిమిది ఆటోలను కంభం ఎస్సై రామా నాయక్ గుర్తించి శనివారం సీజ్ చేశారు. ఆటో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టి సీజ్ ఆటోలను ఆర్టీవోకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

జేపీచెరువు (రాచర్ల), న్యూస్‌టుడే: మండలంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయం నుంచి జేపీ చెరురు వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న గౌస్, రమేష్, అనుములవీడు వద్ద సువర్ణ, చంద్ర ప్రమాదవశాత్తు కింద పడ్డారు. వేరు వేరు చోట్ల జరిగిన ఈ రెండు ప్రమాదాల్లో గాయపడిన వారిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మహిళపై దాడి

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అనుములపల్లి గ్రామంలో ఇంటి స్థలం విషయంలో శనివారం జరిగిన గొడవలో ఒక మహిళ గాయపడింది. పోలీసుల కథనం ప్రకారం స్థానికంగా ఉంటున్న మండ్లా లక్ష్మితో ఇదే గ్రామానికి చెందిన రంగస్వామి స్థలం విషయంలో గొడవపడి గాయపరిచాడు. గాయపడిన మహిళను గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాచర్ల ఏఎస్‌ఐ ఆర్.రామ్మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని పలుగుంటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గత నెల రోజులుగా కనిపించకపోవడంపై రాచర్ల పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పలుగుంటిపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ తండ్రితో కలసి తాపీ పనికి వెళుతుంటారు. విజయవాడకు పనిమీద వెళ్తున్నానని చెప్పి నెల రోజులైనా తిరిగి రాకపోవడంతో భార్య సరోజ రాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్‌ఐ రామ్మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృత్యు నిలయాలుగా బోరు బావులు

పట్టించుకోని అధికారులు


రావిపాడు వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా పంచాయతీ బోరు

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీ, వ్యవసాయ బోర్లు రక్షణ లేకుండా నోర్లు తెరచుకుని ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒక చోట ప్రమాదాల బారిన పడి చిన్నారులు మృత్యువాత పడుతున్నా అధికారులు, రైతులు నిర్లక్ష్యం వీడటం లేదు. ప్రమాదం జరిగాక పాపం అనడం కంటే ముందే నోర్లు తెరచుకున్న బోరుబావులను ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రధానంగా రావిపాడు వెళ్లే మార్గంలో మూడు బోర్లు రక్షణ లేకుండా ఉన్నాయి. కంభం నుంచి నాగులవరం వెళ్లే మార్గంలోని నక్కలగండి కాలువ పక్కన రెండు బోర్లు రాళ్లతో కప్పి ఉంచారు. ప్రమాదాలకు రాళ్లు అడ్డుపడునా అన్నట్లు ఉన్నాయి. వ్యవసాయ పొలాల్లో కూడా ఇలాంటి బోర్లు ఎక్కువగానే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, రైతులు బోరుబావులకు రక్షణ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


గుండ్లకమ్మ వాగు పక్కన బోరుబావి


రోడ్డు మీదకు చేరిన నీరు

తాగునీరు వృథా

ఓబులరెడ్డిపల్లి (రాచర్ల), న్యూస్‌టుడే: మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామానికి రక్షిత మంచినీరు సరఫరా చేసే పైపులైను పగిలిపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. పాలకవీడులో బోరు వేసి గ్రామానికి తాగునీటిని సరఫరా చేస్తున్న పైపులైనుపైన జేసీబీ యంత్రాలు నిలుపటంతో ఇవి పగిలిపోయాయి. వృథాగా పోతున్న నీరంతా రోడ్డుపై నిలబడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తప్పనిసరిగా గ్యాస్‌ను ఉపయోగించాలి

కందులాపురం కూడలి(కంభం), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి గ్యాస్‌ను తప్పనిసరిగా వాడాలని డీఎస్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక కందులాపురం కూడలిలోని గ్యాస్ ఏజెన్సీలో ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో మాధవ కృష్ణారావు ఆధ్వర్యంలో సిలిండర్లు, పత్రాలను అందించారు.


ఉపాధ్యాయులకు గ్యాస్ సిలిండర్లు, పత్రాలను అందిస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు

మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

కంభం, న్యూస్‌టుడే: దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా దళితులకు మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. దళితులను కించపర్చేలా మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్యాస్ సమాచారం

అర్ధవీడు: జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 19 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్ రెడ్డి తెలిపారు.

బేస్తవారపేట : అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 15 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆదివారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు.

కంభం: స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 16 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనక దుర్గాదేవి తెలిపారు.

మార్కెట్ ధరలు

టమోటా-50, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగాళదుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-70, క్యాబేజి-30

ఈనాడు మీ తోడు



మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

గిద్దలూరు పట్టణం	80085 74135
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	8008574138
కంభం	8008574141
బేస్తవారపేట	8008632343
అర్ధవీడు	9652372246











EENADU THE WAY CLASSIFIEDS

AGRIBUSINESS



రైతుమిత్రులకు శుభవార్త! రెగ్యులర్ పంటలువేసి చేతులు కాల్చుకునేకంటే అలోవెరా (కలబంద) సాగుతో అధిక లాభాన్ని పొందండి. పంట మేమే కొంటాం. ✆ 9491112639.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

BUSINESS SERVICES



WANTED DEALERS / AGENTS

Wanted Dealers for "SMILE" Speed Governor For Transport Vehicles Approved by ICAT, CONTACT ✆ 9395158104

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్ముట ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

ఆల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్రదించండి 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Wanted Distributers(free) for Multi Moblie recharge, DTH, Postpaid bills, Money Transfer services in one app 99514 04179.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

మదర్‌బేబి ఫౌండేషన్ Regd. ఉచిత సహాయంతో పాడి, గొఱ్ఱెలు, మత్స్య, టైలరింగ్, పచ్చళ్ళు, కారం, మసాలాలు, చిన్న పెద్ద వ్యాపారాలతో అభివృద్ధి చెందగోరువారు ✆ 8977883939.

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

శ్రీ వాసవి కుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువుల తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోటిబొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్రదించండి రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

గణేష్‌నగ కుటీర పరిశ్రమ 23 వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం తయారు అయినవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. గుంటూరు. ✆ 95056 88898

కంచి, అరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చుడీస్స్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498090930

ఆర్థిక పరంగా ఉన్నతి సాధించాలని కోరుకునే ఉత్సాహవంతులు కావలెను. స్త్రీ/పు సం॥ రియల్ ఎస్టేట్ రంగంలో మీకు ట్రైనింగ్ ఇస్తాం. మా ఖర్చులతో మీరు కోరినంత ఆదాయం ప్రకాశం, గుంటూరు, కృష్ణ జిల్లాలో గఱం 600 నుండి 10 వేల వరకు. క్రొత్తవారికి ప్రాధాన్యత. 73863 75629, 98487 32291.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిం దిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మా ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1000/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజస్. 8510998157/ 315

C.Govt ప్రాజెక్ట్ PMKVY ఫ్రాంచైజ్ కొరకు ఆసక్తిగల NGO'S, విద్యాసంస్థలు, కంప్యూటర్, బ్యూటీషియన్ సెంటర్స్ వారు సంప్రదించండి. ✆ 77994 47034, 81062 71046

Make in India లో భాగంగా సర్జికల్ మెటల్‌తో తయారు కాబడి పోషక పదార్థాలు పాడవకుండా, ఆయిల్ లేకుండా వండుకునే కుక్‌వేర్‌ను ప్రమోట్ చేయడానికి తాలూక వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. మహిళలకి చంపతుటకు ఇది చక్కటి అవకాశం. ✆ 90607 93344, 78995 75899.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2008 Certified Co. Household Goods Shifting anytime any where. ✆ 97043 64389, 92900 87673.

BUILDING & CONSTRUCTION



పాత బిల్డింగ్‌లు పగులకొట్టి కల్ప కొనబడును. ఫర్నీచర్, రేకులు దర్వాజాలు, కిటికీలు, పాత ఇనుము కొనబడును. Cont: 98495 03901, 99492 61705.

బడ్జెట్‌లో సకాలంలో వాస్తు & నిర్మాణ నాణ్యతతో డుప్లెక్స్ విల్లాస్, కమర్షియల్ మాల్స్ సకాలంలో వాస్తు & Sft ప్రకారం నిర్మించి ఇవ్వబడును. 8309883052/ 7989323821.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీలైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము.✆ 96424 58892.

COMPUTER EDUCATION



Free Coaching Tally, DTP, Photoshop, Internet, Basics, Ms Office & c, c++, Java, Auto cad class Starts. Cell: 7337302571.

EDUCATION



UMA'S Talent Sprint బ్యాంక్ కోచింగ్ వారి వినాయక చవితి మెగా ఆఫర్ Free కోచింగ్ & ఆన్‌లైన్ టెస్ట్స్, సంప్రదించండి: చివరి తేది. 25/8/17 Powerd by Talent sprint. Cell: 9652171317.

DISTANCE EDUCATION

డైరెక్ట్ డిగ్రీ అర్హత 10th క్లాస్ B.A, B.Com, B.B.M కోర్సులు. రాయలసీమ యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ C/o శ్రీ నాగార్జున డిగ్రీ కాలేజ్ ఒంగోలు. ✆ 7287875949.

HEALTH CARE



8900 పైగా మల్టీస్పెషాలిటీ హాస్పటల్స్‌లో మీరు, మీ కుటుంబ సభ్యులందరికి వైద్య ఖర్చులకు "క్యాష్‌లెస్" వైద్యము చేయబడును. వివరాలకు: ✆ 70937 26488.

ACUPUNCTURE

థైరాయిడ్, నడుం, బుజం నొప్పులకు ఆక్యుపంక్చర్ ట్రీట్‌మెంట్ - స్టూడెంట్స్‌కి కోచింగ్ ఇవ్వబడును. అమృత ఆక్యుపంక్చర్ 5/3 చంద్రమౌళినగర్ గుంటూరు ✆ 99128 92096.

HOME NEEDS



MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Elegent Colour Detachable Washable. Free Estimation. Durga Prasad. Ph:0863-2254111, 98495 69111.

దోమలా? మీ ఇంటి కిటికీలకు, తలుపులకు మెష్‌లు, అల్యూమినియం మెష్‌డోర్లు, కర్టెన్‌రాడ్స్ & కర్టెన్లు, గ్రైయింట్స్... గణేష్. ✆ 99495 25123.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 12 సం॥ల గ్యారెంటీ అనుభవజ్ఞులచే ఆఫీసులకు బిల్డింగులకు, అపార్ట్‌మెంట్స్‌కు సర్వీస్ సంప్రదించండి: సదరన్ పెస్ట్ కంట్రోల్ ✆ 98481 31213, 91829 67422.

PEOPLE CARE



OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE



హైదరాబాద్ & సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో Plots, Houses, Flats, Lands అమ్మబడును & కొనబడును ✆ 9553424272/ 9703033372.

A.P.రాజధాని , రైతులకు, పూలింగ్‌లో ఇచ్చిన ప్లాట్లు గజం9000/- కమర్షియల్ గజం 12,200/- రాజధానికి 5kmలో గజం5000/- మంగళగిరిలో గజం15000/-. ✆ 93939 30419.

AP నూతన రాజధానిలో గుంటూరు విజయవాడ రోడ్, మంగళగిరి దగ్గరగా CRDA అప్రూవల్ ప్లాట్స్ బ్యాంక్‌లోన్ కలదు. 62 లక్షలకే 3BHK డ్యూప్లెక్స్ 96521 94014.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, వెంగళాద్రి, కాకాని, కొత్త బైపాస్, కొప్పురావూరు, JKC రోడ్‌లో ప్లాట్లు ఆ/కొ సం॥ (జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత). Ph: 94927 70739.

FLAT FOR SALE

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాపీలాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ఫ్లాట్స్ కలవు. ✆ 93930 64363

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌వెన్ఫీల్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

నెల్లూరు బస్టాండ్ బాలకృష్ణ థియేటర్ ఎదురు మారుతీరామ్ అపార్ట్‌మెంట్ నందు 1400 Sft ఫ్లాట్ నెం: 208, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9741305346.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా పామూరు నుండి 5 K.m దూరం (విరువూరు రోడ్)లో తారురోడ్డు ఫేసింగ్‌కు 16 ఎకరముల గొప్ప నీటి వసతి కలిగి, మంచి కండిషన్‌లో గల 675 బత్తాయి, 450 మామిడి, 150 సపోట, 275 టేకు, 150కి పైగా ఇతరచెట్లు కలిగి సంవత్సరానికి 9 లక్షల నికర ఆదాయమునిచ్చే అందమైన తోట అనుకూలమైన రేటుకి అమ్మబడును సంప్రదించండి 9553291315, 9440477859.

PLOT FOR SALE

Plot for Sale Chirala Town 2 Km from Bus Stand 88 Cents Land Dandubata Road Facing 52 Lakhs. ✆ 8801750199/ 8008887974

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు మరియు మంగళగిరి IT హబ్‌కు అతి దగ్గరగా CRDA అనుమతి పొంది 60% బ్యాంక్ లోన్‌తో ఓపెన్ ప్లాట్లు కలవు. 97014 86924.

CHపేట - NRT నేషనల్ హైవే ప్రక్కన అమరావతి - అనంతపూర్ X-ప్రెస్ హైవే జంక్షన్ కావూరు వద్ద & గణపవరం - మురికిపూడి బైపాస్‌కు 1కిమీ దూరంలో పూర్తి డెవలప్డ్ ప్లాట్స్ స్పాట్/వాయిదాలలో అమ్మబడును. ✆ 92464 53477, 98495 22257.

చీరాల ILTD కాలనీలో 89, 90, 91,92 నంబర్లు 4 ప్లాట్లు చుట్టూ 30 అ॥ రోడ్డు కలవి అమ్మబడును సెంటు 4 Laks (లక్షలు) ✆ 9493168158.

చిలకలూరిపేటకు 8 కి.మీ మార్టూరుకు 3 కి.మీ NH16(old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. ✆ 99499 11691, 73820 81040.

చీరాల నల్లగాంధీ బొమ్మరోడ్‌లో బాప్టిస్టు స్కూల్ ఎదురు 25 సెంట్లు స్థలం కలదు. ఎవరైన గొడౌన్‌కు కావలంటే కట్టించి ఇవ్వబడును. సంప్రదించండి: గుత్తికొండ సుబ్బారావు 9866685307, N.బ్రహ్మం. 9441269908.

హైదరాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రీవనం, సైబర్‌సిటీ, స్టార్‌సిటీ, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.


AP రాజధానిలో SRM=VIT యూనివర్సిటీలకు దగ్గరగా CRDA అప్రూవల్‌తో బ్యాంక్ లోన్ వచ్చు ఓపెన్ ప్లాట్స్ & 63 లక్షలకే 3BHK (167 గజాలు) విల్లా. 97006 96786.

REPAIRS



LED, LCD, లు A/cలు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు, సీనియర్ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్, Specialist LED, LCDలు, గ్యారంటీ. సోని ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TOLET



శ్రీహర్షిణి నాగార్జున డిగ్రీ కాలేజి ఎదురు ఈస్ట్‌ఇండియా లేఅవుట్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 9440676788, 98851 49840.

JOBS



Wanted Office Assistant For a Milk Dairy at Podili. Salary Upto 12000. Call: 7032477881

Wanted Site Engineer in Ongole Construction. Contact. 90000 39666

C, C++, Java, Hardware & Net working, Web designing, net, Autocad, Python, 3ds max, Revit, Minm Exp 1 to 2 years. Cell: 7337302571.

Eurth Tech Tronics Company Requires (Fresher & Experienced) Marketing & Sales Executives. Qly: MBA/ Any Degree. ✆ 97034 55550.

Bangalore Car Driver Reqd. 12 Yrs. Experience. Free Stay. Salary 12,000 Plus. Overtime. Call: 09740098064.

Bangalore Guesthouse Cook 7 Yrs. Experience free stay food Salary 10,000. Call 09740098064.

రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు అకౌంటెంట్లు మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం + వసతి, మంచి జీతం కలదు. వయస్సు: 30 - 50 సం॥ చదువు: 10th - డిగ్రీ, నాగోల్ ✆ 9505124000/ 9505125000.

మా కంపెనీలో జాబ్ చేయుటకు 30 మంది యువకులకు అవకాశం- Q: 10th to డిగ్రీ (P/F), వేతనం కేటగిరిబట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ, ఫీజ్ లేదు. ✆ 90100 76432.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

బెంగుళూరులోని ప్రముఖ కాలేజ హాస్టల్‌లో అన్ని వంటలు చేయుటకు అనుభవం గల వంటమాస్టర్ కావలెను. మంచి వేతనం+రూమ్ వసతి కల్పించబడును. ✆ 09972254258.

ప్రముఖ సంస్థ నందు Job చేయుటకు 10th, INTER, డిగ్రీ P/F యువకులు కావలెను. స్టైఫండ్ 8500 శిక్షణ అనంతరం 25 వేలు + బైక్ + ఫుడ్ + రూమ్ సదుపాయం కలదు. సం॥ సెల్: 9912380698.

ఒంగోలులోని A1 కళ్యాణమండపం నందు పనిచేయుటకు ఇంటర్ చదువుకొని అనుభవం కలిగిన సూపర్‌వైజర్లు కావలెను. దంపతులకు వసతి కల్పించబడును. Contact: 9849449012

కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ (పార్ట్/ ఫుల్ టైం) కావలెను. Age: 18 - 35 Yrs. మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies, ✆ 0866- 6624959, 92462 92679.

ఫైనాన్స్ కం॥లో చేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీ॥ 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. (M/F). 7097123016, 7097723016.

సెక్యూరిటి గార్డ్స్ సేల్స్‌మెన్స్ కావలెను. వ-18 నుండి 23 సం॥లోపు, సంప్రదించండి: కోటిస్ షాపింగ్ మాల్, గోపి థియేటర్ ప్రక్కన, ఒంగోలు. 08592281196, 9247584840.

సోలార్ ఉత్పత్తులను సేల్స్ చేయుటకు ఆసక్తి గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. ✆ 9963763782.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు ప్యాకర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను జీతం:- 17000 + OT కలదు. రూం+భోజనం ఫ్రీ. Q: 5th - ఏదైనా డిగ్రీ, 9014721651/ 8142085478.

సౌమ్య ఇంటర్నేషనల్ A/C లాడ్జి కర్నూల్ రోడ్ ఒంగోలు నందు పనిచేయుటకు సర్వీస్ బాయ్స్, హౌస్ కీపింగ్ (Female), రిసెప్షనిస్ట్ కావలెను. Cell: 9133003873.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంచైజ్/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంచైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధుల, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్ జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్లుగా/ స్టోర్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్ర బిర్యానీ/పలావుల) చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

ఒంగోలు ఐడియా షోరూం నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (జెంట్స్) కావలెను. Q: డిగ్రీ, ఒంగోలు లోకల్ వారికి మాత్రమే సంప్రదించండి: 7095902802.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS



Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్, 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమనాథ్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

22-9-17 వైష్ణో 16 రో॥ 20 క్షే॥, 22-10-17 సౌరాష్ట్ర 16 రో॥ 22 క్షే॥, 18-11-17 రామేశ్వరం యాత్ర ట్రైనులో భో+వ॥తో. మల్లాది శ్రీనివాస్, కొవ్వూరు. ✆ 94934 78175, 98488 28175.

శ్రీలంక రామాయణ యాత్ర & శంకరదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

To Be Continued On Page 7

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు సత్వర చర్యలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులతో ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ సంచాలకులు రవీంద్రనాథ్‌ఠాగూర్ అన్నారు. మార్కాపురంలోని ఆ శాఖ డివిజనల్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మొత్తం 1028 పంచాయతీల్లో... ప్రతి పంచాయతీకి అయిదు ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 5140 హెక్టార్లల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. 4600 హెక్టార్లకు సాంకేతిక అనుమతి కూడా లభించిందన్నారు. ఇప్పటికే 200 ఎకరాల్లో సాగు ప్రారంభమైందన్నారు. మార్కాపురం డివిజన్‌లో 1835 హెక్టార్లలో సాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఒక రైతు రెండున్నర ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేస్తే... మొత్తం అమ్మకం ద్వారా రూ. 50 వేలు వస్తుందన్నారు. రైతుకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే నిధులు సమకూర్చి పశుగ్రాస క్షేత్రాలను నిర్మిస్తుందన్నారు. గ్రాసాన్ని రైతులకు కిలో రూపాయి చొప్పున అమ్మకం చేస్తారన్నారు. బోరు సదుపాయం ఉన్న రైతులు పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ నెల 23 నుంచి పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఉప సంచాలకులు బి. మహేశ్వరుడు, సహాయ సంచాలకులు పి.రామారావు, పశువైద్యులు ఎస్.వి.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

చీరాల పట్టణం: ప్రమాదవశాత్తు రైలు ఢీకొన్న సంఘటనలో మహిళ దుర్మరణం పాలయ్యింది. జీఆర్పీ పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం కారంచేడు మండలం కొడవలివారిపాలేనికి చెందిన మంకెన సత్యదేవి(51) ఈమె తోపాటు అదే ప్రాంతానికి చెందిన కొందరు కూలీలు తెనాలిలో పొలం పనులకు వెళ్లేందుకు చీరాల వచ్చారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం గేటు నుంచి రైల్వేస్టేషన్‌కు పట్టాల పక్కగా నడుచుకుంటూ వెళ్తుండగా ఎక్స్‌ప్రెస్ రైలు ఈమెను ఢీకొట్టడంతో సత్యదేవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు మృత దేహాన్ని శవపరీక్ష కోసం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న జిల్లా సైనిక సంక్షేమాధికారిణి రజనీకుమారి

మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సైనికులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమాధికారిణి రజనీకుమారి అన్నారు. శనివారం ఉదయం గిద్దలూరు నగర పంచాయతీలోని ఎన్‌జీవో హోమ్‌లో మాజీ సైనికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాజీ సైనికుల పిల్లలకి సంక్షేమ బోర్డు ద్వారా ఉపకార వేతనాలు, ఆడపిల్ల వివాహానికి రూ.50 వేల నగదు అందజేస్తారని తెలియజేశారు. దివ్యాంగులకు వెయ్యి రూపాయలు పింఛను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.బి.సుబ్బారెడ్డి, గిద్దలూరు మండల కార్యదర్శి డి.సత్యానందం, అర్థవీడు మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు భాషా, సైనిక సంక్షేమ బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥

నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

వారోత్సవాలు సరే... భద్రతేదీ?



ప్రమాదకరంగా బండల తరలింపు...



శిరస్త్రాణం తప్ప ఎటువంటి రక్షణ పరికరాలు లేకుండా పనిచేస్తున్న కార్మికులు →



ఓ క్వారీలో ఇదీ పరిస్థితి...

గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని గ్రానైట్ క్వారీల్లో ఈ నెల 7 నుంచి 12 వరకు భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా కమిటీలు చీమకుర్తి, మార్టూరు, గురిజేపల్లి తదితర ప్రాంతాల్లోని క్వారీల్లో పరిశీలన చేపట్టాయి. ఆదివారం ముగింపు వేడుకలు జరగనున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా... ఆయా గనుల్లో భద్రతాంశాల్లో మాత్రం ఎటువంటి మార్పు కనిపించడం లేదు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనే కార్మికులు పనులు సాగిస్తున్నారు. చేతులకు తొడుగులు, ముఖానికి మాస్క్, షూ వంటి కనీస రక్షణ పరికరాల ఊసు లేదు. శిరస్త్రాణం మాత్రమే కనిపిస్తోంది. రద్దీ మార్గాల్లో రాళ్ల తరలింపు కూడా ప్రమాదకరంగానే సాగుతోంది. ఈ చిత్రాలే అందుకు తార్కాణం.

– న్యూస్‌టుడే, చీమకుర్తి గ్రామీణం

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-86, కర్నూలు-86, విజయవాడ-88, తూర్పు, పశ్చిమ గోదావరి-88, చిత్తూరు-86, నెల్లూరు - 86, విశాఖపట్నం - 79, గుంటూరు -88, ఒంగోలు - 90.

నిధుల మళ్లింపు అభియోగంపై విచారణ

తనిఖీలు చేపట్టిన ఎన్‌సీడీసీ చీఫ్ డైరెక్టర్ తేజోవతి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గొర్రెల యూనిట్లకు కేటాయించిన నిధుల మళ్లింపు అభియోగాలపై ఎన్‌సీడీసీ చీఫ్ డైరెక్టర్ తేజోవతి విచారణ ప్రారంభించారు. రెండు రోజుల విచారణలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆమె- శుక్రవారం ఇంకొల్లు పీఏసీఎస్, శనివారం కొణిదెన సంఘం పరిధిలో విచారణ జరిపారు. అనంతరం ఒంగోలు డీసీవో కార్యాలయాన్ని సందర్శించారు. డీసీఎంఎస్ ప్రతినిధులను పిలిచి విచారణ జరిపారు. సినిమా వ్యాపారం, నిధుల మళ్లింపు వ్యవహారంపై విచారణ జరుపుతున్న విచారణాధికారి పురుషబాబును డీసీవో ఛాంబర్‌కు పిలిపించుకుని వివరాలు ఆరా తీశారు. అనంతరం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు గొర్రెలు, మేకల పెంపకం యూనిట్ల కోసం రూ.28 కోట్లు ఇచ్చినట్లుగా వెల్లడించారు. ఆ నిధులతో మొత్తం 173 సంఘాల పరిధిలో యూనిట్లను ఇచ్చామన్నారు. వీటిలో కొన్ని యూనిట్ల నుంచి అభియోగాలు వచ్చాయన్నారు. ఇంకొల్లు ప్రాంతంలో విచారణ చేశామన్నారు. జిల్లాలో ఐసీడీపీ పథకం ముగిసిందని, ఈ పథకం కింద ఇంకొల్లులో గోదాములు, ఇతర కట్టడాలకు ఇచ్చిన నిధుల వినియోగంపై విచారణ చేశామన్నారు. ఐసీడీపీ ఆడిట్ నివేదిక ఇంకా తయారు కాలేదన్నారు. ఐసీడీపీ ప్రాజెక్టు కింద ఇంత వరకూ జిల్లాకు ఇచ్చిన నిధులు- వాటి సద్వినియోగం, ఇతర అంశాలపై ఆడిట్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో ఆడిట్‌ను పూర్తి చేసి సమర్పించాలని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లకు ఇంకా రూ.8 కోట్ల నిధులు ఉన్నాయని, ఈ రెండు పథకాల్లో నిధుల వినియోగంపై ర్యాండమ్‌గా పరిశీలన చేశామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్‌ను కలిసి ఆయనతో ఐసీడీపీ, గొర్రెలు, మేకల యూనిట్ల పెంపకంపై ఖర్చుపెట్టిన నిధుల వ్యవహారంపై చర్చించామన్నారు. చీఫ్ డైరెక్టర్‌తోపాటు డీసీవో శ్రీకాంత్, డీఆర్‌లు, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.



సహకార అధికారులతో మాట్లాడుతున్న ఎన్‌సీడీసీ చీఫ్ డైరెక్టర్ తేజోవతి

21 నుంచి ఉపాధ్యాయులకు వీడియో సమావేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి ఆధ్వర్యంలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నట్లు డీఈవో విజయభాస్కర్, పీవో సుధాకర్ తెలిపారు. 21, 22న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల పరిజ్ఞానం బోధించే టీచర్లకు, 23న ఉన్నత పాఠశాలల్లో తెలుగు, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం బోధించే టీచర్లు టెలీకాన్ఫరెన్స్‌కు హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులందరూ వారు పనిచేస్తున్న మండలాల్లోనే హాజరుకావాలన్నారు.

నాళ్లకు ప్రేమతో..

క్రికెట్‌లో నవ తరంగం లేఖజ్‌రెడ్డి

అండర్-16, 19 మ్యాచ్‌ల్లో పరుగుల వరద

క్రికెట్‌కు మన దగ్గరుండే క్రేజ్ అంతా ఇంతా కాదు.. చెక్కముక్క పట్టుకుని ఇటుక ముక్కలను వికెట్లుగా పేర్చి ఆడే గల్లీ క్రికెట్ వీరులు మనకు వీధి వీధినా కనిపిస్తూనే ఉంటారు. ఇక క్రికెట్‌ను కేరీర్‌గా ఎంచుకుని ఆడేవాళ్ల సంఖ్య కూడా మన దగ్గర తక్కువేమీ కాదు.. కాకుంటే అది కేవలం పెద్ద పట్టణాలకు మాత్రమే పరిమితం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ప్రొఫెషనల్ క్రికెట్‌లో సత్తా చాటుతున్న వారి సంఖ్య బహుస్వల్పం. కానీ, ఇప్పుడిప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న క్రీడాకారులు సైతం క్రికెట్ మైదానంలో సత్తా చాటుతున్నారు. పట్టణ ప్రాంత వాసులకు తామేం తక్కువ కాదని నిరూపిస్తున్నారు లేఖజ్‌రెడ్డి వంటి చిచ్చర పిడుగులు.

–న్యూస్‌టుడే, ఒంగోలు క్రీడావిభాగం


మిట్టా లేఖజ్‌రెడ్డి.. జిల్లా పశ్చిమ ప్రాంతంలోని బేస్తవారపేట వాసి. తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి, తల్లి లక్ష్మీదేవి.. వ్యవసాయమే జీవనాధారం. భార్యాభర్తలు ఇద్దరూ పొలం పనులు చూసుకుంటారు. కానీ, చంద్రశేఖర్‌రెడ్డికి మొదటి నుంచి క్రికెట్ అంటే అమితాసక్తి. తన బాల్యంలో క్రికెట్ ఆడేవారు. క్రికెటర్ కావాలని కలలు కన్నారు. పరిస్థితుల నేపథ్యంలో ఆయన ముందుకు సాగలేకపోయారు. తన కలను తన కుమారుడి ద్వారా నెరవేర్చుకోవాలని తలంచారు. పెద్దకుమారుడు లేఖజ్‌రెడ్డికి చిన్నతనంలో తానే గురువుగా మారారు. క్రికెట్‌లో ఓనమాలు నేర్పారు. స్వతహాగా ఆఫ్ స్పిన్నర్ అయిన చంద్రశేఖర్‌రెడ్డి.. తాను బంతులు విసురుతూ లేఖజ్‌తో బ్యాటింగ్ చేయించేవారు. అడుగడుగునా కుమారుడిని వెన్నంటి ప్రోత్సహించారు. కుటుంబం నుంచి లభిస్తున్న ప్రోత్సాహంతో క్రికెట్‌లో ముందుకు సాగిపోయాడు లేఖజ్‌రెడ్డి.

మూడేళ్ల క్రితం జిల్లా జట్టులోకి...

స్వగ్రామంలో తండ్రి శిష్యరికంలో క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకున్న లేఖజ్‌రెడ్డి మూడేళ్ల క్రితం తన ప్రతిభతో పీడీసీఏ దృష్టిని ఆకర్షించాడు. జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఇక అక్కడి నుంచి వెనుతిరిగి చూడలేదు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా, వికెట్ కీపర్‌గా అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నాడు. లేఖజ్ ప్రతిభను గుర్తించిన ఏసీఏ కడపలోని అకాడమీకి ఎంపిక చేసింది. అక్కడ తన ప్రతిభకు మెరుగులు దిద్దుకుని అక్కడే పదో తరగతి పూర్తి చేశాడు. ప్రస్తుతం విజయనగరంలోని ఏసీఏ అకాడమీలో శిక్షణ పొందుతూ ఇంటర్ చదువుతున్నాడు. అకాడమీలో నేర్చుకున్న అంశాలను మైదానంలో పాటిస్తూ పరుగుల వరద పారిస్తున్నాడు.

సెంచరీల మోత...

ఇటీవల ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో అనంతపురం జిల్లా జట్టుతో మూడు రోజుల మ్యాచ్.. మ్యాచ్ ఆఖరురోజు.. అనంతపురం జట్టు ప్రకాశం జట్టుకు 143 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తుండటంతో ప్రకాశం బ్యాట్స్‌మెన్ ఒక్కొక్కరుగా వెనుదిరుగుతున్నారు. అప్పటికే క్రీజ్‌లో నిలదొక్కుకున్న లేఖజ్‌రెడ్డి- సహచరులు ఒక్కొక్కరుగా వెనుతిరుగుతున్నా వెరవలేదు. భారీషాట్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. బౌండరీలు, సిక్సర్ల మోత మోగించాడు. 110 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. అతనికి ఒకొక బంతి ఆడే అవకాశం వచ్చి ఉంటే ప్రకాశం జట్టు మ్యాచ్ గెలిచి ఉండేదే. దురదృష్టవశాత్తు సహచర బ్యాట్స్‌మెన్ ఔట్ కావడంతో మ్యాచ్ ఓడిపోయినా అందరి మనసులు గెలుచుకున్నాడు. ఈ ఏడాది అండర్-19 సెంట్రల్ జోన్ టోర్నీలో గుంటూరుపై 85, పశ్చిమ గోదావరిపై 70 పరుగులు చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్-16 గ్రూప్-బి టోర్నీలో ఇప్పటికే రెండు సెంచరీలతో సత్తా చాటాడు. వరుణుడు ఈ టోర్నీకి ఆటంకం కలిగించపోతే మరిన్ని పరుగులు సాధించేవాడినని చెబుతాడు లేఖజ్‌రెడ్డి.. భారత జట్టులో చోటు సాధించాలనే తన తండ్రి లక్ష్యాన్ని చేరుకోవడమే తన ఏకైక లక్ష్యమని చెబుతున్నాడీ క్రికెటర్.



మిట్టా లేఖజ్‌రెడ్డి



గత నెలలో తీగలేరు కాలువ పరిస్థితి

తీగలేరు.. ఇక రైతుకు బెంగలేదు

వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన తీగలేరు కాలువ సాగర్ జలాలతో నిండలేదన్న బెంగ తీరుస్తూ ఇటీవల వర్షాలకు జలకళను సంతరించుకుంది. రైతుల్లో ఆనందం నెలకొంది. మండలంలోని తమ్మడపల్లె నుంచి వీరాయపాలెం వరకూ కాలువను తవ్వారు. వాగులు పారేందుకు కావాల్సిన క్రాసింగ్‌లు మాత్రం తమ్మడపల్లె వద్ద మినహా మిగిలిన చోట్ల నిర్మించలేదు. సుమారు పది చోట్ల పెద్ద మొత్తంలో వాగు క్రాసింగ్‌లు నిర్మించాల్సి ఉంది. అలా నిర్మించినప్పుడే వాగుల ద్వారా వచ్చిన నీటితోపాటు చిన్నపాటి వర్షం కురిసినా.. ఆ నీరు కాలువల్లోకి చేరుతుంది. కిలోమీటరు మేర నీరు చేరి నిల్వ ఉంటుంది. కాలువ కింది ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయి. పది రోజుల కిందట ఎండిపోయిన కాలువ ఇటీవలి వర్షాలతో ప్రస్తుతం పూర్తిస్థాయిలో నిండి కళకళలాడుతోంది. దీంతో రైతులు పంటల సాగుకు సంసిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు పనులు మొదలుపెట్టేశారు. – న్యూస్‌టుడే, యర్రగొండపాలెం



నేడు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకున్న దృశ్యం

అడవి పూల సోయగాలా..

అర్ధవీడు మండలంలోని నల్లమల అటవీ ప్రాంతాలు ప్రకృతి అందాలకు పుట్టినిల్లు. రెండు రోజులుగా ముసురు పట్టి కురుస్తున్న వాన జల్లులకు నల్లమల కొండ లోయల్లో పచ్చదనం మళ్లీ కనువిందు చేస్తోంది. మోడువారిన చెట్ల కొమ్మలు మళ్లీ కొత్త చిగురులు తొడిగాయి. ఇప్పుడిప్పుడే లేలేత పూల మొగ్గలు తమ రంగు రంగుల అందాల సోయగాలతో మనసులను మైమరపించేలా మసకబారిన కన్నులతో చూస్తున్నట్లు ఉన్నాయి. రకరకాల రంగులు.. అంతకు మించిన అడవిపూల అందాలను, వాటి సువాసనలను ఆస్వాదించాలంటే నల్లమలకు రావాల్సిందే అన్నట్లు ఇక్కడి అటవీ ప్రాంతాల్లోని కొండలు, లోయలు పర్యాటకులకు ఆహ్వానం పలుకుతున్నాయి. – న్యూస్‌టుడే, అర్ధవీడు



సాలె గూడులా ఉన్న ఎర్ర దొండతీగ నీలిరంగు పువ్వు



నెమలి కన్ను రంగును మరిపించేలా గడ్డిపువ్వు



పాలతీగ పూల మకరందాన్ని దోచేస్తున్న కీటకాలు



బూడిద రంగు మొగ్గల మధ్య పసుపు రంగుల కందురు పూలు



ధవళ కాంతికే వన్నె తెచ్చేలా నక్షత్రంలా ఉన్న అడవి దొండ తీగ పువ్వు

ఇంట పండిస్తే... ఆ తృప్తే వేరప్పా..!

మేడలు, మిద్దెలపై కూరగాయల సాగు

ఒంగోలు నగరంలో అర్బన్ ఫార్మింగ్ 50 యూనిట్లకు ఉద్యానశాఖ ప్రతిపాదన

సొంతంగా పండించిన చెట్టు ఫలాలు తిన్నా.. ఇంట పెంచిన ఆకుకూరలు, కూరగాయలు వండుకుని తిన్నా.. ఆ ఆనందమే వేరు. మనస్సుకు సంతృప్తి.. శరీరానికి ఆరోగ్యం. ఇంటిల్లిపాదీ వాటిని పెంచి పోషించడం ద్వారా హృదయానికి ఉల్లాసం.. ఇంటికి అందం.. ఆహ్లాదం. ఇంతా బాగానే చెప్పారు.. ఇంట్లో మేముండటానికే జాగా లేదు.. ఇక మొక్కలకు.. అదీ కూరగాయలు, పండ్ల మొక్కలు కూడానా అంటారా..! పట్టణీకరణ వేగవంతమై.. ఇంటి పెరడు అన్న మాటే కరవైన ఈ రోజుల్లో.. ఆకాంక్ష ఉంటే చాలు ఔత్సాహికులకు 'అర్బన్ ఫార్మింగ్' వరంగా నిలుస్తోంది. పైగా పట్టణ ప్రాంతాల్లో ఈ తరహా సాగును ప్రోత్సహించడానికి ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం రాయితీలు కూడా ఇస్తోంది.

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం



ఉద్యానశాఖ రాయితీపై ఇచ్చే కిట్‌లోని పరికరాలు

సాగు ఇలా

అపార్ట్‌మెంట్లు, మిద్దెలు, మేడల్లో ఉండేవారు పైభాగంలోనో, ఎండ తగిలే అవకాశం ఉన్న వరండాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చు. దీనికి కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాలు, ఎరువులు, సారవంతమైన మట్టిని, ఆ మట్టిని నింపుకోవడానికి అవసరమైన సిల్పాలిన్ తొట్లను ఉద్యానశాఖ కిట్ల రూపంలో అందిస్తుంది. రెండు వైపులా ఒకటిన్నర అడుగు విస్తీర్ణం కలిగిన సిల్పాలిన్ సంచులను ఉద్యానశాఖ అందజేస్తోంది. ఒక కిట్‌లో ఎనిమిది సంచులు ఉంటాయి. వాటితోపాటు వర్మీకంపోస్టు ఎరువు, వేపపిండి, సంచిలో నింపడానికి మట్టి, ఆకు కూరల విత్తనాలు, లీటరు నీమ్ ఆయిల్, మినీ స్ప్రేయర్, నీటిలో కరిగే 19-19-19 ఎరువు అందజేస్తారు. మొత్తం కిట్ ఖరీదు రూ. ఆరువేలు. దీనిలో రూ. మూడు వేలు చెల్లిస్తే, మిగిలినది రాయితీగా ఇస్తారు. మట్టి అవసరం లేకుంటే రూ. రెండు వేలు చెల్లిస్తే సరిపోతుంది. ఇంట్లో ఆ కిట్‌ను ఎలా ఏర్పాటు చేసుకోవాలి. ఏ విధంగా సాగు చేయాలనేది ఉద్యానశాఖ నిపుణులు వివరిస్తారు.





మిద్దెలు, వరండాల్లో కూరగాయల సాగు

ప్రజలు కోరితే అదనంగా తెప్పిస్తాం...

రాష్ట్రీయ కృషి వికాస యోజన కింద విజయవాడ, వైజాగ్ తదితర నగరాల్లోనే ఇంత వరకూ ఈ కిట్లను అందజేయగా- ఈ ఏడాది ఒంగోలు నగరానికి 50 యూనిట్ల మంజూరుకు ఉద్యానశాఖ ప్రతిపాదనలు పంపింది. దీనిపై ఉద్యానశాఖ ఏడీ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా ఈ ఏడాది నగరంలో 50 యూనిట్లు ఇవ్వాలని ప్రతిపాదించామని, ప్రజలు కోరుకుంటే అదనంగా తెప్పిస్తామన్నారు. యూరోపియన్ దేశాల్లో ఈ తరహా సాగుకు ప్రజలు అలవాటు పడ్డారని వివరించారు. కిట్‌తోపాటు తీగజాతి కూరగాయల సాగుకు తీగలు, కర్రలు కూడా ఇస్తారన్నారు. నగరంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రయోగాత్మకంగా అర్బన్ ఫార్మింగ్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఆకుకూరలు, కాకర, బీర, పొట్ల, చిక్కుడు, టమోటా, వంగతోపాటు అన్ని రకాల ఆకుకూరలు సేంద్రియ పద్ధతిలో నాణ్యమైనవి పండించుకోవచ్చని వివరించారు. ఒక కిట్‌లో వచ్చే సంచుల్లో కూరగాయలు పెంచితే, ఒక కుటుంబానికి ఏడాది పాటు బయటకొనుగోలు చేసే అవసరం లేకుండా సరిపోతాయన్నారు. ధరలు పెరిగినా, చీకూచింత ఉండదన్నారు. భవిష్యత్తులో ఈ విధానమే అన్నిటికీ పరిష్కారమవుతుందన్నారు.



సిల్పాలిన్ షీటు గురించి వివరిస్తున్న ఉద్యాన శాఖ ఏడీ హరిప్రసాద్

బుల్లి మిస్సైల్

వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఇండియా బంగారు పతకం

రూపకర్త ఒంగోలుకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి



అతి చిన్న మిస్సైల్



బంగారు పతకం, ప్రశంసాపత్రంతో రోహిత్

కమ్మపాలెం(ఒంగోలు నగరం), న్యూస్‌టుడే:

చిన్నతనం నుంచి ఏదో ఒకటి సాధించాలన్న తపన.. అందరిలో ఒకరిగా కాకుండా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలన్న పట్టుదలే ప్రేరణగా ఇంజినీరింగ్ విద్యార్థి తన మేధకు పదును పెట్టాడు. బుల్లి మిస్సైల్స్ తయారు చేసి ఔరా అనిపించాడు. అతడే ఒంగోలు కమ్మపాలేనికి చెందిన దాచర్ల తిరుమలరావు, శ్రీదేవి దంపతుల పెద్దబ్బాయి పాండురంగ రోహిత్. చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థి ఇటీవల సొంతంగా తయారు చేసిన అతి చిన్న మిస్సైల్ ప్రశంసలందుకుంటోంది. మెటల్ బాడీతో సెంటీ మీటరు ఎత్తు ఉన్న బుల్లి మిస్సైల్‌ను యూనివర్సిటీ యాజమాన్యం వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఇండియా సంస్థకు పంపగా.. వారు రోహిత్ తయారు చేసిన మిస్సైల్‌ను పరిశీలించి అభినందించడంతోపాటు బంగారు పతకం, ప్రశంసా పత్రం అందజేశారు.

ఇలా తయారీ

బుల్లి మిస్సైల్ తయారీకి అందుబాటులో ఉన్న ఖర్చు లేని వస్తువులనే రోహిత్ వినియోగించాడు. పెన్నులో పాళీని మిస్సైల్‌కు అనుగుణంగా తయారు చేసి, దానిలో మొత్తగా నూరిన అగ్గిపుల్ల పొడిని దారిలో కూర్చాడు. కంప్రెషర్ సాయంతో గట్టిగా కూర్చి స్టాండ్‌కు అమర్చాడు. తర్వాత అగ్నితో వెలిగించి.. చూడగా తాను అనుకున్న విధంగా ప్రయోగం ఫలించింది. అనుకున్నట్లుగానే మూడు మీటర్ల ఎత్తు వరకూ మిస్సైల్ ప్రభావం చూపించింది.

ప్రయోజనమిది

తాను తయారు చేసిన మిస్సైల్ గురించి రోహిత్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ... టెర్రరిస్టులు ఏదైనా ఇళ్లలోకి ప్రవేశించినప్పుడు బుల్లెట్ ద్వారా హతమార్చడం సాధ్యపడదని, అలాంటి సమయాల్లో ఈ తరహా మిసైల్స్‌ను వినియోగించవచ్చన్నారు. మనుషులు వెళ్లడానికి వీలుకాని ప్రదేశాల్లోకి రోబో ద్వారా చిన్ని మిస్సైల్‌ను పంపి శత్రువులను హతమార్చవచ్చన్నారు. భవిష్యత్తులో ఒకే బాక్సులో 30 వరకూ మిస్సైల్స్ ఉండేలా మరొకటి తయారు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. దీనికి మిత్రుల సహకారం కూడా తీసుకుంటానన్నారు. తనకు పరిశోధన అంటే చాలా ఆసక్తి అని, ఇంజినీరింగ్ పూర్తయ్యాక, ఉద్యోగం కంటే పరిశోధనా రంగం వైపు వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపాడు రోహిత్. తన ప్రాజెక్టును గిన్నిస్‌బుక్‌కు కూడా పంపినట్లు వివరించాడు.

విశ్వనాథ్ మెచ్చిన కుర్రోడు..

కూచిపూడిలో 100కుపైగా ప్రదర్శనలు



వేదికపై కూచిపూడి నృత్యం చేస్తున్న ఫణికుమార్

న్యూస్‌టుడే, ఒంగోలు సంతపేట:

భారతీయ సంప్రదాయ నృత్యాల్లో కూచిపూడిది ఓ విలక్షణ స్థానం. కఠోర సాధన, అకుంఠిత దీక్ష ఉంటే తప్ప రాణించడం కష్టం. ఇలాంటి సంక్లిష్ట నృత్యంలో రాణించడమే కాదు.. ఇటీవల ఒంగోలుకు వచ్చిన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, కళా తపస్వి కె.విశ్వనాథ్ ముందు నృత్య ప్రదర్శన ఇచ్చి ఆయన ప్రశంసలు పొందారు ఒంగోలు గోపాల్‌నగర్‌కు చెందిన కె.ఫణి కుమార్. పండ్ల దుకాణంలో గ్రేడింగ్ చేసే కూలీ కుమారుడైన ఫణికుమార్ పదో తరగతి తప్పాడు. చదువుపై అనాసక్తితో వస్త్ర దుకాణంలో పనికి కుదిరాడు. కానీ, జీవితంలో ఏదో ఒకటి తప్పక సాధించాలన్న ఆలోచన.. పట్టుదల కలిగిందే తడవు.. తనకు ఇష్టమైన కూచిపూడి నృత్యంలోనే రాణించాలని నిర్ణయించుకున్నాడు. దుకాణంలో పని మానేసి, నాలుగేళ్ల కిందట కూచిపూడికి వెళ్లిపోయాడు. అక్కడ నెల రోజుల శిక్షణ అనంతరం డబ్బు సమస్య తలెత్తి శిక్షణ పొందడం భారమైంది. దాంతో ఒంగోలుకు తిరిగొచ్చి... నళినీప్రియ కూచిపూడి నృత్య నికేతన్‌లో శిక్షణకు చేరాడు. తిరిగే తాను పని చేసిన దుకాణంలోనే ఉద్యోగానికి చేరి.. తనకు ఇష్టమైన నృత్యంలో శిక్షణ పొందుతూనే, ఇంట్లోని అవసరాలకు సొమ్మునూ సమకూర్చుతున్నాడు.

తిరుమల తిరుపతి దేవస్థానంలోనూ..



తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల్లో కూచిపూడి నృత్యం చేస్తున్న ఫణికుమార్

యువజన ఉత్సవాల్లో భాగంగా 2015 జరిగిన వేడుకల్లో కూచిపూడి నృత్యంలో 14 మంది పోటీ పడి ద్వితీయ స్థానం, 2016 యువజనోత్సవాల్లో 15 మందితో పోటీ పడి ప్రథమ నిలిచి బహుమతులు అందుకున్నాడు ఫణికుమార్. రోజూ నిరంతరం రెండు గంటలు నృత్య సాధన చేసే ఫణికుమార్- తిరుమల తిరుపతి దేవస్థానం నాథ నీరాజనంలోనూ గత ఏడాది ప్రదర్శన ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో జరిగిన బ్రహ్మోత్సవాల్లోనూ రెండుసార్లు పాల్గొని ప్రతిభ చాటుకున్నాడు. విశాఖ పట్టణం కళాభారతిలో నాలుగు సార్లు, నెల్లూరు జిల్లాలో రెండు సార్లు ప్రదర్శనల్లో పాల్గొన్నాడు. ఇప్పటి వరకూ వంద ప్రదర్శనలు ఇచ్చాడు. ఇటీవల ఒంగోలుకు వచ్చిన కళాతపస్వి, దర్శకుడు కె.విశ్వనాథ్ తన నృత్యం చాలా బాగుందని ప్రశంసించడం, సినీ నటుడు గిరిబాబు తన దగ్గరకు వచ్చి చాలా చక్కగా చేశావంటూ మెచ్చుకోవడం ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందని అంటున్నాడు. ఒక వైపు వస్త్రం దుకాణంలో పని చేస్తూనే, సమయం ఉన్నప్పుడల్లా కూచిపూడి సాధన చేసే ఫణికుమార్- జిల్లా కీర్తిని ఇనుమడింప చేస్తానని అంటున్నాడు. అతడి ఆకాంక్ష, ఆశయం నెరవేరాలని ఆకాంక్షిద్దాం.



వస్త్ర దుకాణంలో సేల్స్‌బాయ్‌గా ఫణికుమార్

> సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
> – గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

విదేశం... విశేషం!

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!





జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.

■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.







■ రోమ్, నపెల్స్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ ఐదో దేశం. ఏటా ఐదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస్ టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీఏ పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్దరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు – ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా – **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని – **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO – ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్ – ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB – ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD – ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

విద్యుత్తు చౌర్యంపై విస్తృత దాడులు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు చౌర్యంపై శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఎన్‌వీఎస్ సుబ్బరాజు ఆధ్వర్యంలో మొత్తం 64 బృందాలుగా ఏర్పడి విద్యుత్తుశాఖ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. జిల్లాలోని అన్ని విద్యుత్తు డివిజన్ల పరిధిలో 3,477 సర్వీసులు తనిఖీ చేశారు. విద్యుత్తు తీగలకు కొక్కాలను తగిలించి నేరుగా విద్యుత్తు చౌర్యం చేస్తున్న 96 మందిపైన, విద్యుత్తు చౌర్యం చేస్తూ పట్టుబడిన తొమ్మిది మందిపైన, ఒక కేటగిరిలో ఉండి మరో కేటగిరిలో విద్యుత్తు వాడుకుంటున్న ముగ్గురిపైన, అదనపు లోడుతో విద్యుత్తు వాడుకుంటున్న 199 మందిపైనా కేసులు నమోదు చేసి.. వారికి రూ.6,68,700 అపరాధ రుసుము విధించారు. దాడుల్లో ఏపీటీఎస్ సీఐ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'దీపం' ఆర్పేస్తోంది...!

(మొదటిపేజీ తరువాయి)

పేరిట లెక్కలు వేస్తున్నారు. పల్లెల నుంచి ఖజానాలో బిల్లులు ఈ విధంగా తీసుకుంటున్నారు. జిల్లాలో ఫలానా దుకాణదారుల వద్దనే కొనుగోలు చేయాలని మొదట నిర్ణయించారు. ఈ దుకాణాల బిల్లులైతేనే ఖజానా శాఖ కార్యాలయాల్లో ఆమోదిస్తారు. ఈ దుకాణాలు, పంచాయతీల పెద్దలు, అధికారుల మధ్యే వీధి దీపాల గూడుపుఠాణీ జరుగుతోంది. పల్లెల్లో దీపాలు వేసిన రెండు, మూడు నెలల్లోనే మళ్లీ మరమ్మతులకు గురవుతున్నాయి. వీటి పేరిట మళ్లీ కొనుగోళ్లు తప్పడం లేదు. ఇలా అంతా పద్ధతి ప్రకారం దోచుకుంటున్నారు.

కొనుగోళ్లలోనే అసలు తంతు...!

వీధి దీపాల కొనుగోళ్లలోనే అసలు దోపిడీ జరిగిపోతోంది. అందుకే సర్పంచులు, కార్యదర్శులు వీటి వ్యయానికి ముందుంటారు. వీటిపై బిల్లులు అడిగిన వెంటనే ఇస్తారు, ఆడిట్‌లో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కావు. కొనుగోళ్లు చేస్తే దుకాణదారుల నుంచి కమీషన్ అందుతుంది. ఇలా ఇన్ని అవకాశాలను చూసుకుని ఇదే దోపిడీకి సరైన మార్గంగా భావించి పంచాయతీల్లో ఖర్చు చేస్తుంటారు.

సాధారణంగా పల్లెల్లో బిగిస్తున్న ట్యూబ్‌లైట్ మొత్తం సెట్ అధికారులు నిర్ణయించిన ధర రూ. 1325. ఇదే సెట్ బయట విపణిలో తీసుకుంటే రూ. 950 ఉంటుంది. ప్రతి గ్రామంలోనూ ఏటా 500కి పైగా ఇటువంటి అవసరాలు ఉంటాయి. తద్వారా చేసిన అధిక వ్యయంలో దుకాణదారుల నుంచి సర్పంచి, కార్యదర్శులకు అనధికారికంగా కొంత నగదు చేరుతుంది. దీనిలోనూ ఓ లొసుగు ఉంది. వీధి దీపాలు కొనుగోలు చేసిన వెంటనే వీళ్లు బిల్లులు చెల్లించరు. కనీసం 4,5 నెలల సమయం పడుతుంది. ఈలోగా దుకాణదారుడు అప్పుగా ఇవ్వాలంటే అధిక ధరకు విక్రయించడం తప్పనిసరి. దుకాణాలకు అధిక ధర చెల్లించాలంటే అనధికారికంగా చేయి తడపడం కూడా తప్పనిసరి. ఇలా ఇరువైపులా అంగీకారంతో



ఎస్.ఎన్.పాడులో వీధి దీపాల కోసం స్తంభాలు

ఈ లావాదేవీలు జరుగుతున్నాయి.

కేవలం 40 వాట్ల సామర్థ్యం ఉన్న ట్యూబ్‌లైట్ చూసుకుంటే విపణిలో రూ. 32 ఉంటుంది. పల్లెల్లో నిర్ణయించిన ధర రూ. 42.., అలాగే 40 వాట్ల రాగికాంతి బల్బు బయట ధర రూ. 110 ఉండగా, పల్లెల్లో నిర్ణయించిన ధర రూ. 160 ఉంటుంది. ఇలా ప్రతి బల్బుకు అదనంగా 30 నుంచి 40 శాతం చెల్లిస్తుంటారు. దీనిలో సగం సర్పంచులు, గ్రామకార్యదర్శులకు వాటాగా చేరుతోంది. జిల్లాలో ఏటా రూ. 10 కోట్ల వరకు ఇలా పక్కదారి పడుతుంది.

అవినీతికి ఆస్కారం లేదు

– డీపీవో ఎన్.వి.వి.ఎస్.ప్రసాద్

వీధి దీపాల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటాం. పంచాయతీల వ్యయాలపై ఏటా తనిఖీలు జరుగుతుంటాయి. ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తమైనా తీసుకుని విచారణ చేపడతాం. లెక్కకు మించి వ్యయం చేసినా, నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి ఆయన మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సెప్టెంబరు పదో తేదీ వరకూ వర్షాలు కురుస్తాయని వాతావరణ పరిశోధన నిపుణులు హెచ్చరించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని పంచాయతీల్లోని సాధారణ నిధులు, ఆర్థిక సంఘం నిధులతో ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేయాలని ఆదేశించారు. గత ఆరు నెలల్లో జిల్లాలోని దర్శి, చీమకుర్తి మండలాల్లో డెంగీ, మలేరియా కేసులు నమోదయ్యాయన్నారు. ప్రత్యేక అధికారులు తగు నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఈవోఆర్డీలతో క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి యాస్మిన్, ఏపీవీవీపీ సమన్వయకర్త డాక్టర్ ఉషా, అదనపు డీఎంహెచ్‌వో పద్మావతి, స్టెప్ సీఈవో బి.రవి తదితర అధికారులు పాల్గొన్నారు.



వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

కాలువలో పడి యువకుడి మృతి

బీరంగుంట(కొత్తపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: ఆక్వా సాగుకు నీరందించేందుకు చెరువులకు పక్కగా తవ్విన కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కొత్తపట్నం మండలం బీరంగుంట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకోగా- శనివారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కొండబిమ్మేడు గ్రామం నుంచి తోయక జగ్గారావు(25), మోహన్ అనే ఇద్దరు స్నేహితులు గురువారం బీరంగుంటకు వచ్చారు. బీరంగుంటలో గత కొన్నేళ్లుగా వీరి స్నేహితుడు రాజేష్ ఆక్వా చెరువుల వద్ద పని చేస్తున్నాడు. దాంతో రాజేష్ వద్ద గురువారం రాత్రి బస చేశారు. శుక్రవారం ఉదయం గతంలో తాము పని చేసిన మోటుమాలకు చెందిన యజమాని శ్రీనివాసులరెడ్డి చెరువుల వద్దకు వెళ్లారు. మధ్యాహ్నం అక్కడే భోజనం చేశారు. కాసేపటి తర్వాత మోహన్‌కు జగ్గారావు కనిపించలేదు. మూర్ఛ వ్యాధితో బాధపడే జగ్గారావు ఏమయ్యాడో తెలియక వెతికే క్రమంలో కాలువ అంచున అతడు వాడే డబ్బా ఒకటి కనిపించింది. కాలువలో పడ్డాడేమో అనే అనుమానంతో వెతగ్గా, జగ్గారావు ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం ఉదయం కాలువలో జగ్గారావు మృతదేహం తేలుతూ కనిపించింది. మృతుని స్నేహితుడు మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైటర్ సీతారామిరెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.



జగ్గారావు మృతదేహం

చిన్న కోడిగుడ్లు వస్తే తిప్పి పంపండి

(మొదటిపేజీ తరువాయి)

అనుమతించాలన్నారు. చిన్నారుల బరువును చూసి, వయస్సు తగినట్లు లేకపోతే పోషణలోపంగా గుర్తించి.. వారికి రెండింతల పోషణ అందించాలని సూచించారు. గృహ సందర్శనలు చేయాలని, నిజాయతీగా పని చేయాలని, దస్త్రాల్లో పక్కాగా నమోదు చేయాలన్నారు. కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యకర వాతావరణంలో నిర్వహించాలని, అమృత హస్తం సమర్థంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం అంగన్‌డీ కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రధాన కార్యాలయంలో సమావేశానికి వస్తే ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఉంటున్నాం. మూత్ర విసర్జనకు మరుగుదొడ్ల వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీడీపీవోలు పి.సులోచన, విజయలక్ష్మి, అంగన్‌వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?

ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.

1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి **జవాబు: 3**

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?

భారత జాతీయోద్యమం



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్



1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్

27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.
Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.



- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ *COULD* is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

కొండ కరిగించేస్తున్నారు

ప్రభుత్వ భూమిలో ఇటుక బట్టీ నిర్మాణం
కొండను తొలచి, నివాసాల మధ్యనే ఏర్పాటుకు సన్నాహాలు
అధికారులు హెచ్చరించినా ఆగని ఆగడాలు



చదును చేసి చెరువు మట్టి తోలిన దృశ్యం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పంటలు పండించుకోమని భూములు ఇస్తే నిబంధనలకు విరుద్ధంగా కొందరు వాటిని వ్యాపార కార్యకలాపాలను వినియోగిస్తున్నారు. విషయం తెలిసి అధికారులు వచ్చి హెచ్చరించి వెళ్లారు. వారి మాటలు పెడచెవిన పెట్టిన సదరు ఆక్రమణదారులు ఏకంగా వారికి కేటాయించిన స్థలం వెనుక ఉన్న కొండనే తొలిచేసి మరింత స్థలం ఆక్రమించేస్తున్నారు. అంతేకాకుండా అక్కడ ఇటుక బట్టీ ఏర్పాటు చేసేందుకు వేగంగా పనులు చేయించేస్తున్నారు. తాజాగా యర్రగొండపాలెం పట్టణ సమీపంలో ఈ వ్యవహారమే జరుగుతోంది.



కొండ పక్కన నిర్మిస్తున్న గదులు

ఇటుక బట్టీల నిర్మాణం కోసం...

యర్రగొండపాలెం రెవెన్యూ పరిధిలోని మార్కాపురం రోడ్డులో ఉన్న పాలకేంద్రం ఎదురుగా 539 సర్వే నంబరులో దాదాపు 400 ఎకరాలు ప్రభుత్వ కొండ పోరంబోకు భూమి ఉంది. దీనికి గతంలో పని చేసిన తహసీల్దార్లలో కొందరు అధికారికంగా, అనధికారికంగా పట్టాలు ఇచ్చారు. అయితే ఈ కొండ బోడు చుట్టూ పెద్దఎత్తున ఆక్రమణలు జరిగాయి. ఈ సర్వే నంబర్లలో పట్టాలు పొందిన కొందరు వ్యక్తులు చాలావరకు కొండబోడు జేసీబీలతో తొలిచేసి మరీ ఆక్రమించేశారు. తాజాగా మరో ఆక్రమణ పర్వం కొనసాగుతోంది. ఇటుక బట్టీ నిర్మించేక్రమంలో దాదాపు రెండెకరాల కొండను కరిగించి నేలంతా చదునుచేసి చుట్టూ రాళ్లతో గోడలాగా నిర్మించారు. ఏటవాలుగా ఉన్న ప్రాంతమంతా దాదాపు 4 అడుగుల మేరా మట్టితో చదును చేయించారు. ఇక్కడ ఇటుకల బట్టీ ఏర్పాటు చేసేందుకు చురుగ్గా పనులు చేస్తున్నారు. దీనికోసం భారీ ఎత్తున చెరువు మట్టితోలి నిల్వ చేశారు. ప్రస్తుతం కొండబోడు పక్కనే గదులు నిర్మిస్తున్నారు.

అధికారులూ... మీకు తెలియదా...!

రెండు నెలల క్రితం ఈ భూమి చదును చేస్తుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకుని పనులు నిలిపేశారు. ఎటువంటి పనులు చేయవద్దని సూచించి వెళ్లారు. కొన్ని రోజుల తర్వాత యథావిధిగా పనులు మొదలుపెట్టి పూర్తిచేశారు. ఇంత జరుగుతున్నా అధికారులకు తెలియకపోవడం గమనార్హం.

నివాసాల పక్కనే...

ప్రస్తుతం ఇటుకల బట్టీ ఏర్పాటుచేస్తున్న ప్రభుత్వ భూమి పక్కనే పలువురు నివాసాలు ఏర్పాటుచేసుకొని జీవిస్తున్నారు. ఇదే సర్వే నంబరులో కొండ బోడు అంచున దాదాపు 50 ఇళ్లు ఉన్నాయి. వీటి వెనకాలే పట్టాలు పొందిన కొందరు ఇలా జనావాసాల మధ్యలో అనుమతి లేకుండా పనులు చేస్తున్నారు.

వెంటనే పనులు నిలిపివేస్తాం

ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇలా అనుమతి లేకుండా ఇతర అవసరాలకు ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధం. పరిశీలించి వెంటనే పనులు జరక్కుండా నిలుపుదల చేస్తాం.

రత్నకుమారి, తహసీల్దార్



బంధువులతో కలిసి అత్తమామల ఇంటి ఎదుట బైఠాయించిన అనూష

అత్త ఇంటి ఎదుట కోడలి ఆందోళన

బాపట్ల, న్యూస్‌టుడే : భర్త వికాస్, అత్తమామలు వేళాంగిణి, పిచ్చయ్య తనను ఇంట్లోకి రానివ్వడం లేదని బాపట్లలోని వివేకానంద కాలనీలోని అత్త ఇంటి ముందు వివాహిత దేవూరి అనూష శనివారం బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరాల రామ్‌నగర్‌కు చెందిన తనకు 2016, ఏప్రిల్ 28న బాపట్లకు చెందిన వికాస్‌తో ప్రేమ వివాహమైందన్నారు. ఈ వివాహానికి పెద్దలు అంగీకరించారని, వరకట్నం కింద రూ.పది లక్షల నగదు, 20 సవర్ల బంగారాన్ని ఇచ్చామని తెలిపారు. కొంతకాలంగా భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇంట్లో నుంచి బలవంతంగా బయటకు పంపించేశారని, రూ.20 లక్షల కట్నం వస్తుందని భర్తకు రెండో వివాహం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నుంచి అత్తమామల ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేస్తుంటే అర్ధరాత్రి పోలీసులు వచ్చి తీసుకెళ్లి బంధువులకు అప్పగించారన్నారు. శనివారం ఉదయం మరలా వచ్చి ఆందోళన కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని వాపోయారు. తన భర్త తనకు కావాలని, అప్పటివరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పారు. అత్తమామలు, భర్త ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లిపోయారు. అనూషకు మద్దతుగా తల్లి పూలి చిన్న, పలువురు బంధువులు ఆందోళనలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ దుర్మరణం

తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో బీటెక్ విద్యార్థి

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్లలోని 216 జాతీయ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కూలీ మృతిచెందగా, ఇంజినీరింగ్ విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం చోటుచేసుకొంది. వెదుళ్లపల్లికి చెందిన కరి వెంకటేశ్వరమ్మ దరివాదకొత్తపాలెం సమీపంలోని ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తోంది. ఆరోగ్యం బాగా లేకపోవటంతో నాలుగు రోజులుగా తన బదులుగా భర్త కరి సుబ్బారావును పనికి పంపుతోంది. వాటర్ ప్లాంట్‌లో పని చేసేందుకు సుబ్బారావు సైకిల్‌పై వస్తుండగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న చీరాలకు చెందిన విద్యార్థి పాలపర్తి సాయిశ్రీహర్ష వేగంగా వచ్చి ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. ఈ ఘటనలో సుబ్బారావుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిన విద్యార్థి శ్రీహర్షను తొలుత బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తీసుకెళ్లారు. రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

21న భారతదేశం విజన్-2022 లక్ష్యాలపై సమావేశం

హాజరుకానున్న కేంద్ర మంత్రి సుజనాచౌదరి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: భారతదేశం విజన్-2022లో భాగంగా సాధించాల్సిన లక్ష్యాలపై ఈ నెల 21వతేదీ ఉదయం పది గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని ఎ1 ఫంక్షన్‌హాలులో సమావేశం, ప్రతిజ్ఞ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి జిల్లా అధికారులతోపాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఆహ్వానిస్తారు. ఆ మేరకు జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయం నుంచి ప్రజాప్రతినిధులకు సమాచారం అందిస్తున్నారు. సమావేశానికి కేంద్ర మంత్రి సుజనాచౌదరి హాజరుకానున్నట్లు అధికారిక సమాచారం అందింది.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకట సుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.

పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.

గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.

వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.

పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.

త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.

పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.



పొటాష్ లోపించిన ఆకు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.

ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

'నీరు- చెట్టు'.. అసలుకే ఎసరెట్టు...

ఇష్టారాజ్యంగా కుంటల్లో పూడికతీత ప్రమాదాలకు నిలయాలుగా తవ్వకాలు



కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడినట్టుంది 'నీరు- చెట్టు' పనుల తీరు. పశువుల తాగునీటికి ఉపయోగపడతాయంటూ కుంటల్లో పూడిక తీత పనులు చేపట్టారు. అయితే అవి కాస్తా ఆ తర్వాత నిరుపయోగంగా మారాయి. కేవలం కమీషన్లు, నిధుల కోసమే ఈ పనులు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'నీరు- చెట్టు' పనులంటూ మండలంలో వాగులు, కుంటల వద్ద ఇష్టానుసారంగా తవ్వకాలు సాగించారు. వాటిని ప్రమాదాలకు నిలయాలుగా మార్చారు. గతంలో ఈ కుంటల్లో నీటిని పశువులు తాగేందుకు వినియోగించుకునేవారు. పనులు చేసిన తర్వాత వాటిల్లోకి పశువులు నీటి కోసం దిగితే తిరిగి పైకి వచ్చేందుకు వీల్లేకుండా పోయాయి. పూడికతీతల పేరుతో ఇష్టానుసారం తవ్వకాలు సాగించి ఎందుకూ ఉపయోగకరం కాకుండా చేయడం గమనార్హం.

నీరు చేరే దారే లేదు...

పనుల ప్రతిపాదనలు: రూ.4.80 లక్షలు
చేసినందుకు చెల్లించింది: రూ.2.10 లక్షలు

శ్యామీర్‌పాలెం, ఆనందపురం మధ్యలో ఉందీ పశువుల కుంట. ఇక్కడ స్థానికులు కొందరు మట్టి కోసం తవ్వకాలు చేపట్టారు. అనంతరం 'నీరు- చెట్టు' కింద ఇష్టానుసారంగా తవ్వకాలు సాగించారు. కనీసం కుంట చుట్టుపక్కల వాలుగా కాకుండా నిటారుగా గోడలా మట్టిని తవ్వకాలు చేశారు. దీంతో ఇటీవల కురిసిన వర్షానికి కట్ట అంచులు కాస్తా జారి కుంటలో పడుతోంది. కట్టలాగా ఏర్పాటుచేసిన మట్టి కారిపోతోంది. కుంటలోకి చుట్టుపక్కల నుంచి నీరు వచ్చే పరిస్థితి లేకపోయింది. రహదారి అంచుల వరకు తవ్వకాలు చేపట్టడంతో పశువులు ఇందులో ఎక్కడ పడిపోతాయోనని పోషకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



నారాయణప్ప కుంట.. ఆదమరిస్తే ప్రమాదమంట...



పనుల ప్రతిపాదనలు: రూ.4 లక్షలు
చేసినందుకు చెల్లించింది: రూ.1.90 లక్షలు

దొండపాడు సమీపంలో ప్రధాన రహదారి పక్కనే నారాయణప్ప కుంట ఉంటుంది. ఈ కుంట గతంలో చిన్నపాటి కొలనుగా ఉండేది. నేడు అక్కడ నేలబావిలా కనిపిస్తోంది. ఈ కుంట లోతు సుమారు 12 అడుగులకు పైనే ఉంది. గ్రామానికి సమీపంలో ఉండటంతో చిన్నారులు గతంలో ఈ కుంటలోకి ఈతకు వెళ్లేవారు. ఇప్పుడు మట్టి తవ్వకాలతో అధ్వానంగా మారింది. నీరు చేరిన సమయంలో లోతు తెలియక కుంటలోకి చిన్నారులు దిగితే ప్రమాదాలకు గురవుతారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం లోతు తెలుపుతూ ప్రమాదసూచికలైనా ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు.

సాంబన్న కుంటతో తప్పని తంటా..

పేరు: సాంబన్న కుంట
పనుల ప్రతిపాదనలు: రూ.3.80 లక్షలు
చేసినందుకు చెల్లించింది: రూ.1.65 లక్షలు

శ్రీరంగరాజపురం, పాలూరు పంచాయతీల సరిహద్దులో సాంబన్నకుంట దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందులో 'నీరు- చెట్టు' కింద శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన ఓ నాయకుడు యంత్రాలతో పనులు చేశారు. దాదాపు 15 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వి పాలూరు పంచాయతీలోని ఒక రహదారికి తరలించారు. అనంతరం కొందరు స్థానికులు కూడా యంత్రాలను ఏర్పాటుచేసి మట్టిని తరలించారు. క్రమపద్ధతిలో కాకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టడంతో పనులు ఎందుకూ కొరకానివిగా మారాయి. గతంలో ఈ కుంట నీటిలో పశువులు దాహం తీర్చుకునేవి. ఇప్పుడు ఇటువైపు పశువులను తీసుకెళ్లాలంటేనే కాపరులు భయపడుతున్నారు. చెరువులోకి దిగి ఎక్కేందుకు కూడా వీల్లేక పోవడంతో పశువులు పడిపోతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శాస్త్రోక్తంగా వరుణయాగం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం చెన్నరాయునిపల్లె సమీపంలో చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరుణయాగం రెండో రోజైన శనివారం కూడా కొనసాగాయి. కంచి శృంగేరి పీఠాధిపతి భారతీతీర్థ మహాస్వామి శిష్యులు, గుంటూరుకు చెందిన అవ్వారి దీక్షితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేడుక నిర్వహించారు. ఉదయం మండప దేవతా పూజలు, మహామంత్ర అనుష్టానాలు, వారుణ అనువాక పారాయణం, విరాటపర్వ పారాయణం, రుద్రాభిషేకం; సాయంత్రం మహామంత్ర అనుష్టానములు, నవగ్రహ హోమాలు, రుద్రహోమం, వరుణహోమం, నీరాజనం తదితరాలు నిర్వహించారు. స్థానిక వేద పండితులు జొన్నాభొట్ల రాముశర్మ, నంద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి అప్పనాచార్యులు యాజ్ఞీకులకు చేదోడుగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్, చెన్నయ్య ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న యాజ్ఞీకులు

నేడు వన భోజనాలు...

వరుణయాగ మహోత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. చివరి రోజున ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజాదికాలు ఉంటాయి. అనంతరం వన భోజన కార్యక్రమం నిర్వహించనున్నారు. వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ... పట్టణవాసులు తమ ఇళ్ల నుంచి పొంగళ్లు తెచ్చి భక్తితో స్వామివారికి సమర్పించనున్నారు. ఈ వేడుకలో భక్తులంతా పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



పూజలందుకుంటున్న శనేశ్వరుడు, పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు

నర్సింగోలు(జరుగుమల్లి), న్యూస్‌టుడే: మండలంలోని నర్సింగోలులో కొలువుదీరిన ప్రత్యేక లింగరూప శనేశ్వరాలయంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా ప్రధాన అర్చకులు జంధ్యాల భాస్కరశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనేశ్వరుడికి తైలాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.



కమీషన్ దుకాణంలో నాణ్యమైన కాయలను వేరు చేస్తున్న కూలీలు

నిమ్మ రైతులకు ఊరట

కిలో రూ.8 నుంచి 24కు ధర
తోటల్లో మొదలైన నిమ్మ కోతలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ధరల విషయంలో కొద్ది నెలలుగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న నిమ్మ రైతులకు ఇప్పుడు కాస్త ఊరట లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో నిమ్మ ధరలు పతనమయ్యాయి. దీంతో చాలా మంది రైతులు కాయలను కోయకుండా తోటల్లోనే వదిలేశారు. మరి కొందరు గిట్టుబాటు ధర రాకపోవడంతో రహదారి పక్కన పారబోశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుని మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయించింది. ఇది కొద్దికాలమే సాగడంతో తిరిగి ధరలు పతనమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు నిమ్మ కాయల ధరలు కిలోకు రూ.8 నుంచి రూ.24 పలుకుతుండటంతో రైతులకు కాస్త ఇబ్బందులు తీరినట్లైంది. హనుమంతునిపాడు మండలంలో రెండు వేల హెక్టార్లలో నిమ్మ తోటలు విస్తరించి ఉన్నాయి. ధరాఘాతంతో వీటిల్లో కొద్ది నెలలుగా కోతలు నిలిచిపోయాయి. ఇప్పుడు ధరలు పెరగటంతో వారం రోజులుగా మళ్లీ కోతలు ఊపందుకున్నాయి. ఈ ప్రాంతం నుంచి కాయలను అహమ్మదాబాద్, ముంబయి మార్కెట్‌లకు ఎగుమతి చేస్తున్నారు. చెన్నై మార్కెట్‌కు కాయలు పంపించగా గత వారం రోజులుగా రూ.24లు ధర పలుకుతోంది. కనిగిరి కమీషన్ మార్కెట్‌కు పరిసర మండలాల నుంచి గతంలో నాలుగు నుంచి అయిదు లారీల సరకు వచ్చేది. ప్రస్తుతం కోతలు మొదలుకావడంతో వీటి సంఖ్య పెరిగింది.



తోటల్లో నిల్వ చేసిన నిమ్మకాయలు

మొక్క లేక పంచభూతాలు కలుషితం

ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు

అద్దంకి, న్యూస్‌టుడే: పర్యావరణ దుష్పరిణామాల పట్ల ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండాలని, మొక్క లేక పంచభూతాలు కలుషితమవుతున్నాయని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ ఎ. రామలింగేశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, హైదరాబాద్ అద్దంకి-గ్రామ భారతి ట్రస్టు సంయుక్తంగా శనివారం నిర్వహించిన 'వనం-మనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటి ఒక్కో విద్యార్థికి ఒక్కో మొక్కను దత్తత ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత చెట్ల నరికివేతను అడ్డుకోవాలన్నారు. నగరాల్లో సూర్యరశ్మి లేని కారణంగా విటమిన్ 'డి' లోపం అధికంగా ఉందన్నారు. సకాలంలో నీరు, గాలి రాకపోవడానికి కారణం మొక్కలు లేకపోవడమేనన్నారు. చట్టాన్ని అతిక్రమించకపోతే చెట్లు పరిరక్షించబడతాయన్నారు. న్యాయమూర్తికి రోటరీక్లబ్ సభ్యులు జ్ఞాపిక అందజేశారు. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వేయి మొక్కలు నాటించడమే లక్ష్యమని ట్రస్టు నిర్వాహకులు ఘంటా రామారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఎన్.శంకరరెడ్డి, గ్రామ భారతి ట్రస్టు అధ్యక్షుడు ఘంటా రామారావు, బొడ్డు భాస్కరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కరి రామకృష్ణారావు, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), మన్నం త్రిమూర్తులు, పంచాగ్నుల ఉదయభాస్కర్, రోటరీ క్లబ్ కార్యదర్శి యర్రమోతు రమేష్‌బాబు, కోశాధికారి అంజాద్‌భాషా పాల్గొన్నారు.



న్యాయమూర్తిని సన్మానిస్తున్న ట్రస్టు సభ్యులు, స్థానికులు

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

పంగులూరు, న్యూస్‌టుడే: పూర్వీకులు నిస్వార్థంగా మొక్కలు పెంచి పోషిస్తే, ప్రస్తుతం నరికివేస్తూ హాని కలిగిస్తున్నారని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ ఎ. రామలింగేశ్వరరావు అన్నారు. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హైకోర్టు న్యాయవాదుల సంఘం కార్యదర్శి బాచిన హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన 'వనం-మనం' కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం సీనియర్ న్యాయవాది ఘంటారామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాటాడారు. మొక్కను తన మూడో బిడ్డగా భావిస్తున్నానని, విద్యార్థులకు దత్తత ఇచ్చానని చెప్పడంతో సమావేశంలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. అనంతరం కర్రసాము గురువు బాచిన ఆదెయ్యను ఘనంగా సన్మానించారు. న్యాయమూర్తి కర్రచేతపట్టి కళాకారులతో కలిసి ఆడుతూ ప్రాచీన కళలపై మక్కువ చాటుకున్నారు. తర్వాత పంగులూరులోని గంగా, పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. దేవాదాయ శాఖ ఏసీ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్త కుర్రా వెంకట్రావు, ఈవో రజనీకుమారి పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. పూజల అనంతరం న్యాయమూర్తికి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు సి.శంభయ్య, ఎంపీడీవో శ్యాంప్రసాద్, స్థానిక జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు రమేష్‌బాబు, అఖిల భారత ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి, ఇతరులు బి.శ్రీనివాసరావు, నాగినేని రామక్రిష్ణ, సీనియర్ న్యాయవాదులు ధనుంజయ్, ఆనందశేషు, రోటేరియన్ సి.వి.రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.




న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు పుస్తకాలు బహూకరిస్తున్న హనుమారెడ్డి

సమన్వయంతోనే కేసుల సత్వర పరిష్కారం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పని చేయాలని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా జడ్జి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు సూచించారు. శనివారం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో జస్టిస్ రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయవాదుల సహేతుకమైన సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఎప్పుడూ ఉంటుందన్నారు. న్యాయస్థానాల్లో కక్షిదారుల సౌలభ్యం కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. న్యాయవాదులు సమస్యలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. న్యాయస్థానాల్లో తెలుగుభాష వాడకంపై న్యాయవాది హనుమారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా- న్యాయస్థానాల కార్యకలాపాల్లో తెలుగు వాడకానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. హైకోర్టులో మాత్రం ఇంగ్లిష్‌లో కార్యకలాపాలు ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎం.జి.ప్రియదర్శిని, ద్వితీయశ్రేణి న్యాయమూర్తి కె.వెంకటరావు, జిల్లా ప్రభుత్వ న్యాయవాది ఎం.అజయ్ బాబు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.శివరామకృష్ణ ప్రసాద్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె.వాసుదేవరావు, వై. కొండారెడ్డి, జె.రాజు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.వి. శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు కె.జానకీరాం, సంయుక్త కార్యదర్శి ఎస్.కె.ఉస్మాన్ సాహెబ్, మహిళా ప్రతినిధి కె.ఉమాదేవి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి కె.ఆర్.తిమోతి పాల్, న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ రామలింగేశ్వరరావును బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అంతకు ముందు ఆయన జిల్లాలోని అన్ని న్యాయస్థానాల న్యాయమూర్తులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పుట్టగొడుగులకు భలే గిరాకీ



గుట్టగా అమ్మకానికి పుట్టగొడుగులు

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలో పుట్టగొడుగులకు డిమాండ్ పెరిగింది. శనివారం ప్రధాన కూడళ్లలో అమ్మకాలకు పెట్టడంతో జనం బారులు తీరి వాటిని కొనుగోలు చేశారు. ఇటీవల మేఘాలు వర్షించడంతో మండలంలోని పలు గ్రామాల పొలాల్లో పుట్ట గొడుగులు ఉబికి బయటకు వస్తున్నాయి. ఒకటి, రెండు పైకి కనిపించగానే కొందరు పుట్ట మట్టి తవ్వేసి వాటిని బయటకు తీస్తున్నారు. పది పుట్టగొడుగులున్న కట్ట ఖరీదు గతంలో రూ.15లు పలుకగా, ఇపుడు రూ.25కు చేరింది. అయితే సహజ సిద్ధంగా దొరికే వస్తువు కావడంతో వినియోగదారులు వాటికోసం ఎగబడుతున్నారు. పట్టణంలోని పాత బస్టాండు, బస్టాండు, భవానీకూడళ్లలో వీటి అమ్మకాల జోరు పెరిగింది. ఈ కారణంగా చికెన్, మటన్‌తో పాటు పుట్టగొడుగులకు గిరాకీ పెరిగింది.



పుట్టగొడుగులు అమ్ముతున్న మహిళలు

జిల్లాలో సరాసరి వర్షపాతం 2.3 మి.మీ.

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా లో సరాసరి వర్షపాతం 2.3 మి.మీ. నమోదైంది. శనివారం జిల్లా వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంది. ఒంగోలులో ఉదయం నుంచి జల్లులు కురుస్తున్నాయి. సాయంత్రం నల్లని మేఘాలతో చలివాతావరణం నెలకొంది. చీమకుర్తి 17 మి.మీ., టంగుటూరు 16.2, ఎస్‌ఎన్‌పాడు 10.8, కొత్తపట్నం 9, దోర్నాల 6.8, అర్ధవీడు 5.4, దొనకొండ 5, జరుగుమల్లి 4.8, తర్లుపాడు 4.4, పెద్దారవీడు 4.2, సింగరాయకొండ 4, ఒంగోలు 3.8, ఎన్‌జిపాడు 3.6, సంతమాగులూరు 3.2, మద్దిపాడు 3, చీరాల 2.8, పొదిలి 2.6, తాళ్లూరు 2.4, ముండ్లమూరు 2.4, అద్దంకి 2.2, వేటపాలెం 2.2, కొనకనమిట్ల 2.2, పర్చూరు 2, బల్లికురవ 1.2, చినగంజాం 1.2, హనుమంతునిపాడు 1.2, యద్దనపూడి 1, ఇంకొల్లు 1, త్రిపురాంతకం 0.6, మార్కాపురం 0.4, యర్రగొండపాలెం 0.4 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది.



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. పుష్యమి నక్షత్రం చతుర్ధశి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు ఇస్తారు. 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తారని వేద పండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు. **– న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)**